క్రైమ్ మిర్రర్®
THE
Voice of Anti Corruption
హైదరాబాద్
22-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 34
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

“ గులాబీ పార్టీకి పక్కలో బల్లెంలా మారిపోయారు కల్వకుంట కవిత. ఒకవైపు కొత్త పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్న ఆమె గులాబీ పార్టీ లక్ష్యంగా విమర్శలు చేస్తూనే ఉన్నారు. చివరకు తన తండ్రిని కూడా లెక్క చేయడం లేదు. జగిత్యాల లో కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి గులాబీ పార్టీలో చేరికపై స్పందించారు కవిత.



# కెసిఆర్‌పై కవిత గురి

### 75 ఏళ్ల కురువృద్ధులే తెలంగాణకు దిక్కా

### తండ్రి పైనే తనయ టార్గెట్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

75 సంవత్సరాల కురువృద్ధులే తెలంగాణకు దిక్కా? అని ప్రశ్నించడం ద్వారా తన తండ్రి కెసిఆర్ పై

మిగతా 3లో



# జగన్‌కు పోటీగా షర్మిల!

వైయస్ షర్మిల పాదయాత్ర చేస్తారా? సోదరుడు జగన్మోహన్ రెడ్డికి సమాంతరంగా ఈ పాదయాత్ర ఉండనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అదే విషయాన్ని చెబుతున్నాయి. రాజకీయంగా జగన్మోహన్ రెడ్డిని షర్మిల తీవ్రంగా విభేదిస్తున్న సంగతి తెలిసిందే.

### పాదయాత్రకు సిద్ధం

### ఆందోళనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

ఈ క్రమంలో జగన్ పాదయాత్రకు చెక్ చెప్పాలన్న ఉద్దేశంతో షర్మిల కూడా రాష్ట్రవ్యాప్తంగా నడిచేందుకు

మిగతా 3లో

# తెలంగాణలో హరీష్ కలకలం!



తెలంగాణలో ఇప్పుడు అందరు చూపు హరీష్ రావు పైన ఉంది. సొంత పార్టీ అధినేత సభకు ఆయన ముఖం చాటేసారు. ఢిల్లీ బాట పట్టారు. దీనిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మాజీ ఎంపీ వినోద్ కుమార్, రవిచంద్రలతో కలిసి ఆయన సుప్రీంకోర్టు న్యాయవాదులను కలిసినట్టు చెబుతోంది గులాబీ పార్టీ. అందుకు సంబంధించిన ఓ ఫోటోను సోషల్ మీడియాలో విడుదల కూడా చేశారు..

### కెసిఆర్ సభకు గైర్హాజరు

### ఢిల్లీలో ప్రత్యక్షం

### బిజెపితో రాజీ కోసమే..

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

అయితే ఈ వివరణ వెనుక బలమైన రాజకీయ కారణాలు ఉన్నాయని తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో ఒక ప్రచారం ఉంది.

**బయట పెట్టిన రేవంత్..**

జగిత్యాల సభకు హరీష్ రావు గైర్హాజరు వెనుక ఉన్న కారణాన్ని బయటపెట్టారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఈ పర్యటన కేవలం న్యాయపరమైనది మాత్రమే కాదని.. దీని వెనుక పక్క పొలిటికల్ సెటిల్మెంట్ ఉందని ఆరోపణ చేశారు రేవంత్. హరీష్ రావు ఆర్ఎస్ఎస్ పెద్దలతో

మిగతా 2లో




# ఉద్యోగుల బదిలీలకు ఓకే

- సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తేసిన సర్కారు
- మే 1 నుంచి 31లోగా ప్రక్రియ పూర్తి కావాలి
- ఒకే చోట మూడేళ్లు ఉన్నవారు బదిలీకి అర్హులు
- నాలుగేళ్లు ఉన్నవారికి తప్పనిసరి స్థానచలనం
- క్యాడర్ల వారీగా బదిలీల ప్రాధికార కమిటీల ఏర్పాటు
- మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

రాష్ట్రంలోని ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకోసం ఉద్యోగుల సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. మే 1 నుంచి 31వ తేదీలోగా ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మిగతా 23లో



# టిడిపికి దేవినేని ఉమా గుడ్ బై!

### తీవ్ర మనస్తాపంతో సీనియర్ నేత

### మొన్నటి ఎన్నికల్లో టికెట్ త్యాగం

### కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న దక్కని నామినేటెడ్ పదవి

### పిలిచి సముదాయించిన సీఎం చంద్రబాబు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో**


తెలుగుదేశం పార్టీలో దేవినేని ఉమామహేశ్వరరావు అసంతృప్తిగా ఉన్నారా? పార్టీకి గుడ్ బై చెప్పేందుకు నిర్ణయం తీసుకున్నారా? అలా జరుగుతున్న ప్రచారంలో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో

మిగతా 2లో

# తమిళనాడు ప్రచారంలో ఖర్గే వివాదదాస్పద వ్యాఖ్యలు

- మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు
- అలా అనలేని మళ్లీ వివరణ ఇచ్చిన ఖర్గే

చెన్నై: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు



మిగతా 3లో





# ఎన్నికల బరిలో వీరప్పన్ ఫ్యామిలీ!

### భార్య, కుమార్తె పోటీ.. గెలిచే ఛాన్స్ ఉంటుందన్న సర్వేలు

**క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్:**

ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా కొన్ని రకాల ప్రత్యేకతలు ఉంటాయి. కొన్ని ప్రముఖ కుటుంబాలు బరిలో ఉంటాయి. ఇప్పుడు తమిళనాడులో అటువంటి సీన్ కనిపిస్తోంది. గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ ఫ్యామిలీ

మిగతా 2లో

# తెలంగాణలో బస్సులు బంద్

- రాష్ట్ర వ్యాప్త సమ్మెలోకి ఆర్టీసీ కార్మికులు
- అధికారుల కమిటీతో జేఏసీ చర్చలు విఫలం
- నాలుగు వారాల సమయం కోరిన కమిటీ
- పదే పదే వాయిదా సరికాదన్న జేఏసీ నేతలు
- ప్రజా రవాణాపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం



మిగతా 2లో

# 25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం

- ప్రైవేట్ పరం చేసే యత్నాలను అడ్డుకుంటాం
- ప్రజలు సమస్యల్లో ఉంటే సభలతో కాలయాపనా
- జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి




# తెలంగాణలో హరీష్ కలకలం!



(మొదటి పేజీ తరువాయి)

చర్చించేందుకే ఢిల్లీ వెళ్లినట్లు రేవంత్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై నియమించిన సిసి ఘోష్ కమిషన్ విచారణపై తెలంగాణ హైకోర్టు ఏప్రిల్ 22న కీలకతీర్పు ఇవ్వనుంది. ఒకవేళ తీర్పు ప్రతికూలంగా వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించడానికి హరీష్ రావు ఢిల్లీ వెళ్లారని గులాబీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కానీ సీఎం రేవంత్ ఆరోపణలతో ఇప్పుడు ఇది కొత్త టర్న్ తీసుకుంది.

**ఆర్ఎస్ఎస్ తో చర్చలు..**

బిజెపికి మార్గదర్శకం చేసేది ఆర్ఎస్ఎస్. అందుకే ఆర్ఎస్ఎస్ కీలక నేతలతో చర్చించేందుకు హరీష్ రావు ఢిల్లీ వెళ్లారని.. వాటికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. సిపిఐ విచారణ నుంచి తప్పించుకునేందుకు కేంద్ర పెద్దల ద్వారా ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని కోణంతో అధికార కాంగ్రెస్ పార్టీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. కేవలం లాయర్లతో మాట్లాడడానికి హరీష్ ఢిల్లీ వెళ్లారని ఎవరు అనుకోవడం లేదు. కెసిఆర్ సభకు గైర్హాజరయ్యేలా పరిస్థితి ఉందంటే హరీష్ రావు ఇబ్బంది పడి ఉంటారని అర్థమవుతోంది.

**అయోమయంలో గులాబీ..**

మరోవైపు హరీష్ రావు వ్యవహారం విషయంలో గులాబీ పార్టీకి అంతుపట్టడం లేదు. అధిష్టానం నిర్ణయం మేరకు హరీష్ రావు ఢిల్లీ వెళ్లారా? లేకుంటే వ్యక్తిగత రక్షణ కోసమా? అన్నది టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఒకవైపు కాళేశ్వరం విచారణ గండం వెంటాడుతోంది. మరోవైపు హరీష్ రావు రహస్య పర్యటన మీడియా ద్వారా బయటకు రావడం సంచలనంగా మారింది. అయితే ఇంత జరుగుతున్నా హరీష్ రావు మౌనంగా ఉండడం రకరకాల చర్చ నడుస్తోంది.

# టిడిపికి దేవినేని ఉమా గుడ్ బై!

సీటు త్యాగం చేశారు ఈ మాజీ మంత్రి. కానీ కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ఎటువంటి పదవి దక్కలేదు. కనీసం హై కమాండ్ నుంచి స్వాంతన రాలేదు. దీంతో పార్టీ మారేందుకు ఈ సీనియర్ నేత ప్రయత్నాలు చేస్తున్నట్లు పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మరోవైపు పార్టీ అధినేత చంద్రబాబు పిలిచి సముదాయించినట్లు సమాచారం.

**అధినేతకు సన్నిహితుడు..**

తెలుగుదేశం పార్టీలో దేవినేని ఉమామహేశ్వరరావు సీనియర్ మోస్ట్ లీడర్. చంద్రబాబుతో పాటు లోకేష్ కు అత్యంత సన్నిహితుడు కూడా. కృష్ణాజిల్లాలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. జిల్లా రాజకీయాలను శాసించారు. అయితే మైలవరం నియోజకవర్గం నుంచి చివరి నిమిషంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు వసంత కృష్ణ ప్రసాద్. ఆయన కోసం దేవినేని ఉమామహేశ్వరరావు ను సముదాయించారు చంద్రబాబు, లోకేష్. పెద్దాయనతో పాటు చిన్నబాబు సముదాయించేసరికి సీటు త్యాగం చేశారు దేవినేని ఉమామహేశ్వరరావు. అలా వసంత కృష్ణ ప్రసాద్ కు ఛాన్స్ దక్కింది. ఆయన గెలుపు కోసం దేవినేని ఉమామహేశ్వరరావు సైతం కృషి చేశారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. సీటు త్యాగం చేసిన సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు ఇప్పటివరకు అవకాశం దక్కలేదు. రాజ్యసభతో పాటు ఎమ్మెల్సీ పదవుల భక్తి సమయంలో మాత్రం ఉమామహేశ్వరరావు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తర్వాత కనీస పరిగణలోకి తీసుకోలేదు. ఇప్పుడు కూడా నాలుగు రాజ్యసభ పదవులను భర్తీ చేయనున్నారు. రకరకాల పేర్లను పరిగణలోకి తీసుకుంటున్నారు కానీ.. దేవినేని ఉమామహేశ్వరరావు ప్రస్తావన లేదు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది.

**చంద్రబాబు కీలక హామీ..**

జూన్లో రాష్ట్రం నుంచి నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే అందులో ఒక రాజ్యసభ పదవి తనకు ఖాయం చేయాలని ఉమామహేశ్వరరావు పట్టుబడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సీనియర్ల ద్వారా సమాచారం తెలుసుకున్న చంద్రబాబు దేవినేని ఉమామహేశ్వరరావు ను పిలిపించి మాట్లాడినట్లు తెలుస్తోంది. తప్పకుండా న్యాయం చేస్తానని.. సముచిత స్థానం కల్పిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు సమాచారం. తొందరపడి ఏ నిర్ణయం తీసుకోవద్దని.. నీ భవిష్యత్తు నా బాధ్యత అంటూ చంద్రబాబు తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో దేవినేని ఉమామహేశ్వరరావు మెత్తబడినట్లు సమాచారం. చూడాలి మరి ఏం జరుగుతుందో..

**సుదీర్ఘ నేపథ్యం..**

ఆది నుంచి దేవినేని ఉమామహేశ్వరరావు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చారు. ఆయన సోదరుడు దేవినేని వెంకటరమణ తెలుగుదేశం పార్టీలో మంత్రిగా కూడా వ్యవహరించారు. 1999లో జరిగిన రైలు ప్రమాదంలో వెంకటరమణ మృతి చెందారు. ఆయన రాజకీయ వారసుడిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు దేవినేని ఉమామహేశ్వరరావు. నందిగామ నియోజకవర్గానికి జరిగిన బై ఎలక్షన్స్ లో గెలిచారు దేవినేని ఉమ. 2004లో అదే నందిగామ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. నియోజకవర్గాల పునర్విభజనతో 2009లో నందిగామ కనుమరుగయింది. మైలవరం తెరపైకి వచ్చింది. తొలిసారిగా నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు ఉమా. కానీ ఆ రెండు సార్లు తెలుగుదేశం ప్రతిపక్షానికి పరిమితం అయింది. 2014లో అదే మైలవరం నుంచి మూడోసారి గెలిచిన ఉమామహేశ్వరరావుకు చంద్రబాబు తన క్యాబినెట్లో ఛాన్స్ ఇచ్చారు. కీలకమైన జలవనరుల శాఖను నిర్వర్తించారు. 2019లో మాత్రం ఓడిపోయారు ఉమా. 2024లో అసలు టిక్కెట్ దక్కలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనకు కీలకమైన పదవి దక్కుతుందని భావించారు. కానీ ఆ అవకాశం కూడా ఇవ్వలేదు చంద్రబాబు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నట్లు తెలుస్తోంది.

# ఉద్యోగుల బదిలీలకు ఓకే

బదిలీలు పారదర్శకంగా జరగాలి.. ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా సాగాలని ప్రభుత్వం ఆయా శాఖల అధికారులను ఆదేశించింది. బదిలీ ఉత్తర్వులు అందుకున్న తర్వాత ఉద్యోగి మూడు రోజుల్లోగా కొత్త పోస్టులో జాయిన్ కావాలని సూచించింది. లేదంటే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది. సెకండ్ లెవెల్, హైలెవెల్ గెజిటెడ్ అధికారులకు సొంత జిల్లాల్లో పోస్టింగులిచ్చే సందర్భంలో నిబంధనలు వర్తిస్తాయని, బదిలీలన్నీ ఉద్యోగుల అభ్యర్థన మేరకు జరుగుతున్న బదిలీలు(రిక్వెస్ట్ ట్రాన్సఫర్స్)గానే పరిగణిస్తామని, బదిలీ ప్రయాణ భత్యాన్ని(టీటీఏ) చెల్లించబోమని స్పష్టం చేసింది. అయితే, జనగణనలో పాల్గొనే సిబ్బందికి బదిలీల నిబంధనలేవీ వర్తించవని తెలిపింది. జూన 1 నుంచి మళ్లీ సాధారణ బదిలీలపై నిషేధం కొనసాగుతుందని పేర్కొంది. రాష్ట్ర స్థాయి, మల్టీ జోనల్/జోనల్ స్థాయి, జిల్లా స్థాయి పోస్టుల బదిలీల కోసం ప్రభుత్వం మూడు వేర్వేరు ప్రాధికార కమిటీలను ఏర్పాటు చేసింది. రాష్ట్ర పోస్టుల ప్రాధికార కమిటీలో సంబంధిత శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/ముఖ్యకార్యదర్శి, విభాగాధిపతి, ముఖ్యకార్యదర్శి నియమించే అదనపు/సంయుక్త/ఉపకార్యదర్శి సభ్యులుగా ఉంటారు. మల్టీజోనల్/జోనల్ పోస్టులకు సంబంధించి విభాగాధిపతి, ముఖ్యకార్యదర్శి నియమించే అదనపు/సంయుక్త/ ఉపకార్యదర్శి, రీజినల్ ఆఫీసర్/అదనపు/సంయుక్త సంచాలకులు సభ్యులుగా ఉంటారు. జిల్లా పోస్టుల ప్రాధికార కమిటీలో జిల్లా కలెక్టర్, అదనపుకలెక్టర్/జిల్లా రెవెన్యూ అధికారి, సంబంధిత శాఖ జిల్లా అధికారి సభ్యులుగా ఉంటారు.

**బదిలీల షెడ్యూల్ ఇలా..**

బదిలీలకు అర్హులైన ఉద్యోగుల జాబితాలు, క్లియర్ వెకెన్సీల వివరాల వెల్లడి: మే 1 నుంచి మే 7 వరకు ఉద్యోగులు తమ ఆప్షన్లు ఇవ్వడం: మే 8 నుంచి మే 15 వరకు దరఖాస్తుల పరిశీలన, కౌన్సెలింగ్ కోసం మాస్టర్ జాబితా **రూపొందించడం:** మే 16 నుంచి మే 24 వరకు **బదిలీల ఉత్తర్వుల జారీ:** మే 25 నుంచి మే 31 వరకు

**బదిలీల మార్గదర్శకాలు ఇలా..**

-2026 జనవరి 1 నాటికి ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగీ బదిలీకి అర్హులే. భార్యాభర్తల (స్పౌజ్) కేసు కింద బదిలీలు కోరుకునే వారికి మూడేళ్ల నిబంధన వర్తించదు. 2025 డిసెంబరు 31 నాటికి ఒకే చోట నాలుగేళ్లకు మించి సర్వీసు కలిగి ఉన్న ఉద్యోగిని తప్పనిసరిగా బదిలీ చేయాలి. 2027 మే 31 లోపు పదవీ విరమణ పొందే ఉద్యోగులకు ఈ నిబంధన నుంచి మినహాయింపు. వారు బదిలీ కోరితేనే పరిగణనలోకి తీసుకోవాలి. ప్రభుత్వ పనులకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి.. ప్రతి క్యాడర్లో 40 శాతానికి మించి బదిలీలు చేపట్టరాదు. ఒకే ప్రదేశాన్ని(ప్లేస్) ఒకరి కంటే ఎక్కువ మంది ఉద్యోగులు కోరుకున్నట్లయితే... స్పౌజ్ కేసులు, 2027 మే 31లోపు పదవీ విరమణ పొందే ఉద్యోగులు, 70 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్న వారు, మానసిక వైకల్యం ఉండే పిల్లలున్న ఉద్యోగులు, వితంతువులు, ఆరోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులకు ప్రాధాన్య క్రమంలో అవకాశమివ్వాలి.

**బదిలీల ప్రక్రియ ఇలా చేపడతారు..**

ఆయా విభాగాధిపతులు.. ఉద్యోగుల వివరాలను క్యాటగిరీ, క్యాడర్ల వారీగా జాబితాలను నోటీసుబోర్డులపై బహిర్గతపర్చాలి. ఉద్యోగుల నుంచి ఆప్షన్లు స్వీకరించే ముందు ఎక్కడెక్కడ వేకెన్సీలున్నాయో వెల్లడించాలి. తప్పనిసరిగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల పేర్లనూ వెల్లడించాలి. ఉద్యోగులు తాము బదిలీ కోరకునే ఐదు ప్రాంతాలను ప్రాధాన్య క్రమంలో నిర్దేశిత ప్రొఫార్మాలో ఆప్షన్లు ఇచ్చుకోవాలి. సమస్యాత్మక ప్రాంతాలతోపాటు ఇతరప్రాంతాల్లో కనీస సంఖ్యలో సిబ్బంది ఉండేలా అధికారులు చూసుకోవాలి. సమస్యాత్మక ప్రాంతాల్లోని ఖాళీలకు సరిపడా సిబ్బంది ఆప్షన్లు ఇవ్వకపోతే... లాటరీ పద్ధతిని అనుసరించాలి. బదిలీలన్నీ ఆనలైన కౌన్సెలింగ్ ద్వారా పారదర్శకంగా చేపట్టాలి. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంపులు-రిజిస్ట?ట్రషన్లు, రవాణా, అటవీ శాఖలు ఈ ప్రక్రియను అనుసరిస్తూనే.. ప్రత్యేక మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలి.

# తెలంగాణలో బస్సులు బంద్

తెలంగాణలో ఆర్టీసీ బస్సులన్నీ ఎక్కడికక్కడ డిపోల్లోనే ఉండిపోనున్నాయి. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిశీలించేందుకు ప్రభుత్వం నియమించిన ఐఏఎస్ అధికారుల కమిటీతో జేఏసీ నేతలు జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో కార్మికులంతా సమ్మెబాట పట్టారు. సమ్మె యోచనను నాలుగు వారాలపాటు వాయిదా వేసుకోవాలన్న కమిటీ సూచనకు వారు అంగీకరించలేదు. ప్రభుత్వం గతంలోనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారు. ప్రజా రవాణా వ్యవస్థకు కీలకమైన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో మరోసారి కార్మికు ఆందోళన మళ్లీ ఉధృతమవుతోంది. ఐఏఎస్ అధికారుల కమిటీతో ఆర్టీసీ జేఏసీ నేతలు జరిపిన కీలక చర్చలు ఎలాంటి నిర్ణయానికి రాకుండానే విఫలమయ్యాయి. దీంతో కార్మిక సంఘాలు కఠిన నిర్ణయం తీసుకుని మంగళవారం అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి దిగనున్నట్లు ప్రకటించాయి. ఆర్టీసీ కార్మికులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈ చర్చలను ఎంతో ఆశగా ఎదురుచూశారు. ముఖ్యంగా ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, వేతన సవరణ అమలు, పదోన్నతులు, సేవా భద్రత వంటి ప్రధాన అంశాలపై స్పష్టమైన హామీలు వస్తాయని భావించారు. అయితే కమిటీ మాత్రం ఈ సమస్యల పరిష్కారానికి కనీసం నాలుగు వారాల సమయం అవసరమని సూచించింది. సమ్మెను తాత్కాలికంగా విరమించుకోవాలని జేఏసీని కోరింది. అయితే ఆ ప్రతిపాదనను జేఏసీ నేతలు తిరస్కరించారు. తమ డిమాండ్లు కొత్తవి కావని, గతంలోనే ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు మాత్రమే కోరుతున్నామని అన్నారు. సమస్యలను మళ్లీ మళ్లీ వాయిదా వేయడం తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కార్మికుల



సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో సమ్మె తప్పనిసరి అయిందని తెలిపారు.

**32 డిమాండ్లతో..**

జేఏసీ ప్రకటన ప్రకారం మొత్తం 32 డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సు సేవలు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ మరింత దెబ్బతినే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొంటుందన్నది ఆసక్తికరంగా మారింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం, ప్రైవేట్ వాహనాలను వినియోగించడం వంటి చర్యలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు చర్చల ద్వారానే సమస్య పరిష్కారం సాధ్యమని భావిస్తున్న ప్రభుత్వం.. కార్మిక సంఘాలను మళ్లీ చర్చలకు ఆహ్వానించే అవకాశమూ ఉంది. సమ్మె నేపథ్యంలో రాష్ట్ర రాజకీయ వాతావరణం కూడా వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే అవకాశం ఉండగా కార్మిక సంఘాలు తమ డిమాండ్లపై రాజీ పడే పరిస్థితి కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం, ఆర్టీసీ జేఏసీ మధ్య తదుపరి పరిణామాలు రాష్ట్ర ప్రజలకు అత్యంత కీలకంగా మారాయి.

# ఎన్నికల బరిలో వీరప్పన్ ఫ్యామిలీ!

ఇప్పుడు తమిళనాడు ఎన్నికల బరిలో దిగింది. వీరప్పన్ భార్యతో పాటు కుమార్తె ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అయితే వారు వేరువేరు పార్టీల నుంచి బరిలో దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**గంధపు చెక్కల స్మగ్లర్ గా..**

గంధపు చెక్కల స్మగ్లర్ గా దేశవ్యాప్తంగా హల్చల్ చేశారు వీరప్పన్. కర్ణాటక నుంచి తమిళనాడు వరకు ఉన్న అటవీ ప్రాంతంలో వీరప్పన్ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వాలను సైతం గడగడలాడించారు. అయితే పోలీస్ ఎన్కౌంటర్లో ఆయన హతం అయ్యారు. కానీ ఆయన చనిపోయిన ప్రతిసారి ఆయన పేరు వినిపిస్తూనే ఉంటుంది. వీరప్పన్ భార్యతో పాటు కుమార్తె సైతం మీడియాలో ఎక్కువగా కనిపిస్తూ ఉంటారు. అయితే తాజాగా తమిళనాడు ఎన్నికల్లో వీరప్పన్ మొదటి భార్య ముత్తు లక్ష్మి, కుమార్తె విద్యారాణిలు పోటీ చేస్తున్నారు. ముత్తు లక్ష్మి డీవీకే పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు. క్రిష్ణగిరి నియోజకవర్గం నుంచి ఆమె బరిలో ఉన్నారు. ఆమె ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇస్తున్నట్లు పొలిటికల్ పండితులు చెబుతున్నారు. వీరప్పన్ భార్య ధాటికి మిగతా పార్టీల అభ్యర్థులు ఎదురీదుతున్నారు. అక్కడ త్రిముఖ పోటీలో గెలుపు ఎవరిది అనేది చెప్పలేకపోతున్నారు.

**ఎన్ టి కే తరఫున కుమార్తె..**

వీరప్పన్ వారసురాలిగా రంగంలోకి దిగారు ఆయన పెద్ద కుమార్తె విద్యారాణి. ఎన్ టి కే పార్టీ తరఫున ఆమె పోటీలో ఉన్నారు. మెట్టూరు నియోజకవర్గ నుంచి పోటీ చేస్తున్నారు. అయితే ఈ ఇద్దరికీ గత మంచి రాజకీయ అనుభవం ఉంది. వీరప్పన్ సానుభూతిపరుల ఆశీర్వాదం కూడా ఉంది. అందుకే ప్రధాన రాజకీయ పార్టీలు వారిద్దరికీ టిక్కెట్లు ఇచ్చాయి.

**ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తూ..**

అయితే ఈ ఇద్దరు నాయకులు ఇప్పుడు వీరప్పన్ ఫోటో తోనే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండడం విశేషం. వన్నియర్ సామాజిక వర్గానికి చెందిన వీరప్పన్ కు ఆ కులంలో మంచి సానుభూతి ఉంది. దీనిని వీరు తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. అంతేకాదు వీరప్పన్ తమిళనాడు కోసం ప్రాణాలు అర్పించారని.. అటవీ సంపదను పరిరక్షించారని ఒక నమ్మకంగా చెబుతున్నారు. వీరప్పన్ కుటుంబానికి చెందిన ఈ ఇద్దరు మహిళలకు అండగా వన్నియర్ సామాజిక వర్గానికి చెందిన యువకులు ఎక్కువగా తరలివస్తున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లోనే వీరప్పన్ కుమార్తె విద్యారాణి మంచి ప్రభావం చూపారు. క్రిష్ణగిరి నియోజకవర్గంలో పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. కేవలం 2000 ఓట్ల తేడాతోనే ఓడిపోయారు. ఇప్పుడు అదే స్థానంలో వీరప్పన్ మొదటి భార్య ముత్తు లక్ష్మీ పోటీ చేస్తున్నారు. అయితే సర్వేల్లో ఈ ఇద్దరు ముందంజలో ఉండడం విశేషం. ఓటర్లు మద్దతు తెలిపితే మాత్రం వీరప్పన్ ఫ్యామిలీ అసెంబ్లీలో అడుగు పెట్టడం ఖాయం.

# 25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆర్టిసి కార్మికులంటే లెక్కలేనితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. ఆర్టిసిలో కార్మికులు లేకుండా చేసి సంస్థను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్టిసి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమ్మెకు దిగిన ఆర్టిజన్లను బెదిరించి విధుల్లో చేరేలా ఒత్తిడి చేశారని అన్నారు. ప్రజలందరూ సమస్యల్లో ఉంటే అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదని అన్నారు. ఆర్టిసిని ప్రైవేటుపరం చేసే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరిచారు. వెంటనే ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం, ప్రతిపక్షం సభలు పెట్టాయంటూ మండిపడ్డారు. ప్రతిపక్షం ఉట్టికథలు చెబితే.. ప్రభుత్వం పిట్టకథలు చెప్పిందంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో బీజేపీపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడలేదని జాగృతి అధ్యక్షురాలు నిలదీశారు. వెయ్యి ఏళ్లైనా బీఆర్ఎస్ మారదని కవిత వ్యాఖ్యానించారు. గుంటనక్క నిన్న ఢిల్లీ వెళ్లి ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిసిందన్నారు. ప్రాజెక్ట్లో అవినీతి నుంచి బయటపడేందుకు ఆర్ఎస్ఎస్తో చర్చలు జరిపారంటూ కవిత ఆరోపించారు. ఈనెల 25న తెలంగాణ రాజకీయాల్లోకి నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని, ప్రజలందరికీ ఈ వేదిక నుంచి ఆహ్వానం పలుకుతు న్నామని చెప్పారు. పార్టీ ఆవిర్భావ సభకు సిరిసిల్ల నుంచి పార్టీ కార్యకర్తలు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారని తెలిపారు. తమ పార్టీ ఆవిర్భావ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే క్యాడర్ వాహనాలకు ఎలాంటి ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని పోలీసులు, అధికార యంత్రాంగాన్ని కోరారు.

## ప్రతి విద్యార్థి భవిష్యత్ లో పదిమందికి సహాయం చేయాలి

**కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి**

**ఇంటర్ విద్యార్థులకు పారితోషికం అందజేత**

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మానవసేవే మాధవసేవ అని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి అన్నారు..ఫౌండేషన్ ఆధ్వర్యములో మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి ద్వితీయ,తృతీయ బహుమతులు పారితోషికాలు అందజేశారు..18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 151 మంది విద్యార్థులకు 245000 అందజేశారు..మనకోసం మనం బ్రతకడంలో గొప్పేమి లేదు,మన కోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్నవారికోసం బ్రతకడమే గొప్పతనం అన్నారు.



# కెసిఆర్‌పై కవిత గురి

**(మొదటి పేజీ తరువాయి)**

గురిపెట్టినట్టు అనిపించారు. పొలిటికల్ రిటైర్మెంట్ తీసుకోవాలని సలహా ఇచ్చారు. లేకుంటే అవమానాలు ఎదుర్కోక తప్పదు అని హెచ్చరికలు పంపారు. తెలంగాణలో అసలైన యువత చచ్చిపోయారా? బతికున్నారా? వారి భవిష్యత్తు ఏంటి? ఆమె ప్రశ్నించిన తీరు పొలిటికల్ వర్గాల్లో సంచలనంగా మారింది. హైదరాబాదులో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె వయస్సు మళ్ళిన నేతలే యువతకు ప్రతినిధులుగా చలామణి అవ్వడం హాస్యాస్పదమన్నారు. ఇది యువత ఆకాంక్షలను వ్యతిరేకించడమేనని మండిపడ్డారు.

**జూలు విదుల్చుతున్న కవిత..**

కొత్త పార్టీ దిశగా అడుగులు వేస్తున్న కవిత జూలు విదిల్చుతున్నారు. ముఖ్యంగా గులాబీ పార్టీని టార్గెట్ చేస్తున్నారు. ఇప్పటివరకు సోదరుడు కేటీఆర్, సమీప బంధువు హరీష్ రావును లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు. ఇప్పుడు మాత్రం తన తండ్రి కెసిఆర్ పై నేరుగా గురిపెట్టారు. రాజకీయ రిటైర్మెంట్ తీసుకోవాలని అర్థం వచ్చేలా ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ పొలిటికల్



సర్కిల్లో సెగలు రేపుతున్నాయి. గులాబీ పార్టీపై కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీలో మహిళలకు ఎంత మాత్రం గౌరవం లేదని తేల్చి చెప్పారు. కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే పార్టీ నడుస్తోందని ఆరోపించారు. ఆ పార్టీ ఓటమిని కార్యకర్తలకు, ప్రజలకు నిందించడం కేసిఆర్ కు తగదు అనిత పలికారు. తెలంగాణ ఉద్యమకారులను విస్మరించి.. కేవలం తన చుట్టూ ఉన్న భజనపరుల మాటలకే ప్రాధాన్యం ఇస్తుండడం వల్లే పార్టీకి ఈ దయనీయ స్థితి ఎదురైందని చెప్పారు.

**రేవంత్ తీరుపై విసుర్లు**

మరోవైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరుపై కూడా కవిత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఢిల్లీలో ఆర్ఎస్ఎస్ పెద్దలతో గులాబీ పార్టీ గుంట నక్క కలిసేందుకు వెళ్లిందని రేవంత్ చెబుతున్నారని.. కానీ ఆయనే పెద్ద గుంట నక్క అని.. ఆర్ఎస్ఎస్ పెద్దలతో సంధి చేసుకున్నారు అంటూ ఆరోపించారు. కోర్టు తీర్పులను ప్రభావితం చేసే విధంగా సీఎం మాట్లాడుతున్నారని.. తెలంగాణలో ప్రతిపక్షాలు లేకుండా చేయడమే రేవంత్ లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసే అర్హత రేవంత్ రెడ్డికి లేదని.. ప్రజల మనోభావాలను గౌరవించకుండా పదేళ్లపాటు సీఎంగా ఉంటానని రేవంత్ ఎలా చెబుతారని ప్రశ్నిస్తున్నారు. మహిళగా మీ ముందుకు వస్తున్న కవితను తెలంగాణ సమాజం ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. మొత్తానికి అయితే ఏకంగా తండ్రికి కెసిఆర్ పై కవిత గురిపెట్టడం ఇప్పుడు తెలంగాణ సర్కిల్స్ లో పెను సంచలనమే.

# జగన్‌కు పోటీగా షర్మిల!

సిద్ధపడుతున్నట్లు ప్రచారంలో ఉంది. అదే జరిగితే జగన్మోహన్ రెడ్డికి షాక్ తప్పేలా లేదు.

**జీవన్మరణ సమస్య.:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. వచ్చే ఎన్నికలు ఆ పార్టీకి చావో రేవో లాంటివి. ఈ క్రమంలో పార్టీని మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు సిద్ధపడుతున్నారు. 2027 ద్వితీయార్థంలో పాదయాత్ర ప్రారంభించి 2029 ఎన్నికల ముంగిట ముగించాలని భావిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాలను చుట్టేయాలని చూస్తున్నారు. అందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. అయితే ఇప్పుడు షర్మిల సైతం పాదయాత్రకు సిద్ధపడుతుండడం జగన్మోహన్ రెడ్డికి ఎంత మాత్రం మింగుడు పడడం లేదు. షర్మిల పాదయాత్ర చేస్తే జగన్మోహన్ రెడ్డి చేసే యాత్రకు పెద్దగా హైలెట్ రాదని పొలిటికల్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పాదయాత్రకు అధ్యుడు పాదయాత్ర అనగానే వైయస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారు. 2003లో ఆయన పాదయాత్ర చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి ఇచ్చారు. అటు కేంద్రంలో సైతం యూపీఏ అధికారంలోకి వచ్చేందుకు కారణం అయ్యారు. అయితే అటు తర్వాత చాలామంది నేతలు పాదయాత్ర చేశారు. 2012లో జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు సిద్ధపడ్డారు. ఇంతలోనే ఆయన అక్రమాస్తుల కేసుల్లో అరెస్టయ్యారు. దీంతో పాదయాత్ర చేసే బాధ్యతను అప్పట్లో షర్మిల తీసుకున్నారు. ఆమె పాదయాత్ర పుణ్యమా అని 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గౌరవప్రదమైన అసెంబ్లీ సీట్లు వచ్చాయి. అదే సమయంలో చంద్రబాబు పాదయాత్ర చేస్తే టిడిపి అధికారంలోకి వచ్చింది. 2017లో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేశారు. 2019లో గెలిచారు. 2023లో తెలంగాణ కాంగ్రెస్ నేత రేవంత్ పాదయాత్ర చేశారు. అక్కడ ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. నారా లోకేష్ పాదయాత్ర చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. ఇంతలా తెలుగు రాష్ట్రాల్లో పాదయాత్ర పెనవేసుకుపోయింది.

**పోటాపోటీగా..**

మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ తరఫున పాదయాత్ర చేసేందుకు షర్మిల సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర తేలిపోవడం ఖాయం. పైగా ఇప్పటికే ఒకసారి పాదయాత్ర చేశారు. ఒకసారి అధికారంలో కూడా ఉన్నారు. అందుకే మునుపటి అంతలా పాదయాత్ర సక్సెస్ అయ్యే అవకాశం లేదు. ఇప్పుడు షర్మిల సైతం పాదయాత్రకు దిగుతుండడం జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందికరమే.

## తమిళనాడు ప్రచారంలో ఖర్గే వివాదదాస్పద వ్యాఖ్యలు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆయన క్షమాపణలు చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది అన్నాడీఎంకే-భాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రిని 'టెర్రరిస్టు'గా అభివర్ణించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే నని విమర్శించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరిరోజైన మంగళవారంనాడు ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ప్రచార సభలో చేసిన టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, సీబీఐ, ఈడీ, ఆదాయం పన్ను శాఖ వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఆ సందర్భంలోనే తాను మాట్లాడానని, మోదీని టెర్రరిస్టు అని తాను అనలేదని చెప్పారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పడమే తన ఉద్దేశమని వివరించారు. కాంగ్రెస్, డీఎంకే కూటమి సాగించిన ప్రచారంపై మీడియా అడిగినప్పుడు, చాలాబాగా జరిగిందని, అన్ని చోట్ల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం తమ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఖర్గే సమాధానమిచ్చారు. రాహల్ గాంధీ, స్టాలిన్ ఒకే వేదిక నుంచి ప్రచారం సాగించకపోవడంపై అడిగినప్పుడు, ఆ విధంగా చూడకూడదని, ప్రతి ఒక్కరూ ప్లానింగ్ ప్రకారమే ప్రచారం చేస్తుంటారని చెప్పారు. 'నేను ఒకచోట నుంచి ప్రచారం చేస్తే, రాహుల్ మరో చోట ఉంటారు. ఎవరు ఎక్కడ ప్రచారం చేసినా సమష్టి ఆలోచనతోనే ప్రచారం సాగుతుంది. అంతా కలిసికట్టుగా పోరాటం సాగించాం. మేము గెలుస్తాం' అని ఖర్గే సమాధానమిచ్చారు. మోదీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈ అవమానకర వ్యాఖ్యలపై ఖర్గే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు స్పందించారు. తాను ఎప్పుడూ మోదీని ఉగ్రవాది అని అనలేదన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. ప్రధాని మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మైండ్‌సెట్‌కు ఆయన చేసిన వ్యాఖ్యలు అద్దంపడతాయన్నారు.

## మునుగోడులో మొదటి ప్రాధాన్యత విద్యకే : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## నియోజకవర్గ ప్రజలు నా సొంతం.. బడి గుడి కంటే ఎక్కువ





**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో ఐదవ తరగతి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం చేపట్టారు.శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ప్రతి ఒక్కరు మంచి పౌరుడుగా తీర్చిదిద్దాలంటే పునాది చదువనీ విద్యార్థిని విద్యార్థులకు ఎంత చేసిన తక్కువే అన్నారు.ప్రజా ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు వస్తున్నాయి.మునుగోడు లో కూడా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వస్తున్నాయి .ఇప్పటికే మునుగోడు లో 200 కోట్ల వ్యయంతో పిల్లలు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతుందనీ గుర్తుకు తెచ్చారు.పదిమందికి సహాయం చేసే స్థితికి తెలంగాణ విద్యార్థులు ఎదగాలి అని కోరారు.

# ఎమ్మెల్యే చే నగదు బహుమతి అందుకున్న గురుకుల విద్యార్థులు

**చౌటుప్పల్, ఏప్రిల్ 21, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025 -26 ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ప్రథమ స్థానం విద్యార్థులకు 25,000 రూపాయలు , ద్వితీయ స్థానం విద్యార్థులకు 15 వేల రూపాయలు, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు 10 వేల రూపాయల నగదుతో పాటు జ్ఞాపికలను అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రం బంగారుగడ్డ కాలనీలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో రాణించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతుల చేతుల మీదుగా మంగళవారం నగదు, జ్ఞాపికలను అందుకున్నారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో కే వైష్ణవి 992/1000, ఎం హిందు 990/1000, వి.చందన 989/1000. బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో జి రేణు శ్రీ 992/1000, వి సారిక 989/1000, జై కీర్తన 988/1000 మార్కులతో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో రాణించి మంగళవారం మునుగోడులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా నగదు బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ విజిత, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభను గుర్తించి నగదు ప్రోత్సాహ బహుమతిని అందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే కళాశాల ప్రిన్సిపాల్ కు,అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## 150 వ సారి రక్తదానం చేసిన అంజిరెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, రక్తదానమే ప్రాణదానమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సభ్యులు అంజిరెడ్డి మంగళవారం తలకొండపల్లిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 150 వ సారి రక్తదానం చేసిన అంజిరెడ్డిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తం ఏ ఫ్యాక్టరీలోనూ ఇప్పటివరకు తయారు చేయలేదని కేవలం మనిషి మాత్రమే ఇంకో అవసరం ఉన్న మనిషికి ఇవ్వాల్సిందేనని కాబట్టి ఇలాంటి రక్తదాన శిబిరాలు విరివిగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 45 కిలోలు బరువున్న,18 ఏళ్లు దాటిన యువకులు ఎవరైనా రక్తాన్ని దానం చేయవచ్చని, రక్తదానం పట్ల అపోహలు తొలగించుకోవాలని, సూచించారు. 150 వ సారి రక్తదానం చేసిన అంజిరెడ్డిని ఘనంగా సన్మానించి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పిన్ ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీత నరసింహ టిపిసిసి రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి డిసిసి లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి రవీందర్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు జిల్లా మాజీ గవర్నర్ చెన్న కిషన్ రెడ్డి, డాక్టర్ దామోదర్ రెడ్డి రీజియన్ చైర్ పర్సన్ జనార్ధన్ రెడ్డి, జోన్ చైర్ పర్సన్ జూలూరు లింగయ్య క్లబ్ అధ్యక్షుడు కే గోవర్ధన్ రెడ్డి, సెక్రటరీ గంప శ్రీనివాస్, కోశాధికారి గంగుల శ్రీనివాస్ రెడ్డి కంటే ఓంకారం లక్ష్మీనారాయణ, కే రామ్ రెడ్డి,గుజ్జరి నరసింహ,టీచర్ జంగయ్య, జూలూరు రమేష్, ఎం చంద్రశేఖర్ , వెంకటేష్, రాజు బిచ్య నాయక్ , కుమార్ గౌడ్ తదితరులతోపాటు క్లబ్ పిఆర్ఓ ఎండి పాషా, తదితరులు పాల్గొన్నారు



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు





# జనాభా దామాషా ప్రకారం పదవులు

### కాంగ్రెస్‌కు బలం: నీలం మధు ముదిరాజ్


**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 21:** రాబోయే స్థానిక ఎన్నికలు మరియు పార్టీ పదవుల పంపిణీలో జనాభా ప్రాతిపదికను పాటించాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. సామాజిక న్యాయం అమలు చేసినప్పుడే కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయిలో తిరుగులేని విజయాన్ని సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని రెడ్లాస్ హోటల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా రాజకీయ పరిణామాలు, ఎన్నికల వ్యూహాలపై విస్తృత చర్చ జరిగింది.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రతి సామాజిక వర్గానికి వారి జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల ఆశయాలను గౌరవిస్తూ టిక్కెట్ల పంపిణీ జరగాలని మంత్రిని కోరారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని, కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు దక్కాలని పేర్కొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, పార్టీ లో అంతర్గత విభేదాలు లేకుండా పనిచేస్తేనే విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. అందరినీ కలుపుకొని పార్టీని విజయపథంలో నడిపిస్తామని నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ ఆంజనేయులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు శశికళ యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, టోపాజీ అనంత కిషన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా తదితరులు పాల్గొన్నారు.

# చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులను మర్యాద పూర్వకంగా కలిసి పల్లెర్ల చేనేత కార్మికులు

### రుణమాఫీ కానీ చేనేత కార్మికుల కోసం వినతిపత్రం అందచేత



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ళఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన చేనేత కార్మికులు చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయంలో జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు(ఏడిని) మర్యాద పూర్వకంగా కలిసి రుణమాఫీ రాని చేనేత కార్మికులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముద్ర లోన్ తీసుకున్న చేనేత కార్మికులకు లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం జరిగింది . కాని ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామ చేనేత సహకార సంఘం లోని చేనేత కార్మికులు సాయిని పురుషోత్తం , రాపోలు స్వామి , గుర్రం మల్లేషం , గుర్రం భిక్షపతి లకు సంబంధిత కెనరా బ్యాంక్ ( అరూర్ ) లో రుణమాఫీ కాలేదు . వీటి విషయంపై కెనరా బ్యాంక్ మేనేజర్ ని కలిస్తే మీయొక్క ముద్ర లోన్ సంబంధించిన పేపర్లు కనిపిస్తలేవని సమాధానం చెప్తున్నారు . ఇట్టి విషయాన్ని ఏ డి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు . ముద్ర లోన్ డబ్బులు ప్రతి నెల కట్టిన స్టేట్మెంట్ పేపర్లని ప్రామాణికంగా తీసుకొని మాకు రుణమాఫీ చేయాలని చేనేత కార్మికులు కోరారు . మా సమస్యను మీరు ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోయి పరిష్కరిస్తారనే నమ్మకంతో యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకుల గారికి చేనేత కార్మికుల తరుపున వినతిపత్రం అందజేసామని అన్నారు . దయచేసి మాకు రుణమాఫీ వచ్చేల సహకరించి మాకు న్యాయం చేయగలరని అధికారులకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , చేనేత నాయకులు పొడుగు వెంకటేష్ , రుణమాఫీ కాని బాధితులు రాపోలు స్వామి , సాయిని పురుషోత్తం , గుర్రం మల్లేష్ , గుర్రం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు .




# నమ్మకం అజ్ఞానానికి పునాదా? నిజాన్ని అన్వేషించే సమయం!

**మానవ పరిణామ క్రమంలో రెండు అదృశ్య శక్తులు ఎప్పుడూ ఒకదానితో ఒకటి కుస్తీ పడుతూనే ఉన్నాయి ఒకటి హృదయాన్ని శాసించే నమ్మకం, మరొకటి మేధస్సును మేల్కొలిపే జ్ఞానం. నమ్మకం మనిషికి కొండంత అండను ఇస్తుంది, కుంగిపోయిన వేళ ధైర్యాన్ని నూరిపోస్తుంది. జ్ఞానం మనిషిని అజ్ఞానపు చీకటి పొరల నుండి విడదీసి, సత్యం వైపు అడుగులు వేయిస్తుంది. అయితే, ఇక్కడ ఒక గమ్మత్తైన, అదే సమయంలో కాస్త భయం గొలిపే ప్రశ్న మనల్ని ఎప్పుడూ వెన్నాడుతూనే ఉంటుంది నమ్మకం వల్ల అజ్ఞానం పెరుగుతుందా? మనం ఎంతో పవిత్రంగా భావించే నమ్మకమే మన ఎదుగుదలకు సంకెళ్ళు వేస్తోందా? ఈ సున్నితమైన అంశంపై మనం ముసుగు తీసి, నిర్భయంగా ముచ్చటించాల్సిన సమయం ఆసన్నమైంది.నమ్మకం అనగానే మనకు వెంటనే గుర్తుకు వచ్చేది దేవుడు లేదా మతం.**

కానీ, నమ్మకం అంతకంటే చాలా లోతైనది, విస్తృతమైనది. మన నిత్య జీవితంలో అడుగు తీసి అడుగు వేయాలన్నా నమ్మకం ప్రాణాధారం. ఓ డాక్టర్ చీటీ రాసిస్తే, ఆ మందు మనల్ని బ్రతికిస్తుందని నమ్ముతాం. రైలు టికెట్టు కొంటే, అది మనల్ని గమ్యానికి చేరుస్తుందని విశ్వసిస్తాం. ఇద్దరు వ్యక్తుల మధ్య బంధం నిలవాలన్నా, అది నమ్మకం అనే పునాది మీదే సాధ్యం. ఇవి జీవితపు చక్రాలను సాఫీగా తిప్పే ఇంధనాలు.అయితే, సమస్య ఎక్కడ మొదలవుతుందంటే గుడ్డి నమ్మకం ప్రవేశించినప్పుడు. ఏ విధమైన తర్కం లేకుండా, ప్రశ్నించే స్వభావాన్ని చంపేసి, ఇది తరతరాలుగా వస్తోంది కాబట్టి నేను నమ్ముతాను అనడం ప్రమాదకరమైన మలుపు. అక్కడ జ్ఞానం తన వెలుగును కోల్పోతుంది. ఆ ఖాళీలో అజ్ఞానం మెల్లగా గూడు కట్టుకుంటుంది.చరిత్రను ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే, నమ్మకం అనే పేరుతో జ్ఞానాన్ని ఎలా బలితీసుకున్నారో అర్థమవుతుంది. గెలీలియో గెలీలీ గుర్తుండే ఉంటాడు. సూర్యుడే సౌరమండలానికి కేంద్రమని ఆయన శాస్త్రీయంగా నిరూపించినప్పుడు, అప్పటి సమాజం పాత నమ్మకాలతో కళ్ళు మూసుకుపోయింది. భూమి కదలదు, అది విశ్వానికి కేంద్రం అనే మొండి నమ్మకం కోసం ఒక మేధావిని జైలు పాలు చేశారు. ఇక్కడ నమ్మకం జ్ఞానాన్ని కాపాడలేదు, పైగా సత్యాన్ని ఖైదు చేసింది.మన భారతదేశ చరిత్ర కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఒకప్పుడు సతీసహగమనం, బాల్యవివాహాలు, అంటరానితనం వంటివి సమాజంలో అంతర్భాగంగా ఉండేవి. ఎందుకు? ఎందుకంటే అవి పెద్దలు చెప్పిన ఆచారాలు అనే నమ్మకం ప్రజల మెదళ్ళలో బలంగా నాటుకుపోయింది. రాజా రామమోహన్ రాయ్, జ్యోతిబా పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానుభావులు ఈ నమ్మకాల కోటలను బద్దలు కొట్టడానికి తమ జీవితాలనే పణంగా పెట్టాల్సి వచ్చింది. నమ్మకం పేరుతో అజ్ఞానాన్ని సాకడం సమాజానికి ఎంతటి శాపమో ఈ ఉదాహరణలే సాక్ష్యం.మనిషికి తన చుట్టూ జరుగుతున్న వింతలకు సమాధానం దొరకనప్పుడు ఒక రకమైన అభద్రతా భావం కలుగుతుంది. దీనినే మనస్తత్వ శాస్త్రవేత్తలు "జశీస్త్రఅఙఅజవ జశ్రీశింబతీవ" అంటారు. అంటే, అస్పష్టతను భరించలేక మనసు ఏదో ఒక సమాధానాన్ని వెతుక్కుని అక్కడే ఆగిపోతుంది. వర్షం ఎందుకు పడుతోంది?అని అడిగితే, దేవుడు కరుణించాడు అని చెప్పడం చాలా సులభం. ఇది మనసుకు ప్రశాంతతను ఇస్తుంది కానీ, మేఘాలు ఎలా ఏర్పడతాయి అనే జిజ్ఞాసను చంపేస్తుంది.ఈ మానసిక సౌకర్యం అనే వలవల్ల మనిషి లోతైన అన్వేషణను మానేస్తాడు. ఉదాహరణకు, నేటికీ కొన్ని గ్రామాల్లో పిల్లాడికి జ్వరం వస్తే హాస్పిటల్‌కు తీసుకెళ్లడానికి బదులు దిష్టి తీయించడానికో, మంత్రాలు వేయించడానికో మొగ్గు చూపుతారు. దేవుడికి మొక్కితే తగ్గిపోతుంది అనే నమ్మకం ఇక్కడ ఆధునిక వైద్య జ్ఞానాన్ని తలుపు బయటే నిలబెడుతుంది. ఈ అజ్ఞానపు పంతం వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోయిన విషాద గాథలు మన కళ్ళ ముందే ఉన్నాయి. మరి నమ్మకం మొత్తం విషపూరితమైనదేనా? అంటే కాదనే చెప్పాలి. నమ్మకం లేనిదే మనిషి మనలేడు. కానీ, అది జ్ఞానంతో కూడిన నమ్మకం అయి ఉండాలి. మహాత్మా గాంధీకి అహింసపై అచంచలమైన నమ్మకం ఉండేది. కానీ అది గుడ్డిది కాదు; అది మానవ స్వభావంపై ఉన్న లోతైన అవగాహన (ఖఅశీష్ట్రీవస్త్రవ) నుండి పుట్టింది. స్వామి వివేకానంద ఎప్పుడూ ఒక మాట అనేవారు విశ్వాసం అంటే కళ్ళు మూసుకోవడం కాదు, సత్యాన్ని దర్శించిన తర్వాత కూడా దానిపై నిలబడటం.నమ్మకం ఒక దీపం లాంటిది. అది దారి చూపాలి కానీ, కళ్ళు కనిపించకుండా చేయకూడదు. జ్ఞానం ఆ దీపానికి వెలుతురునిచ్చే చమురు లాంటిది. ఈ రెండింటి మధ్య సమతుల్యత ఉన్నప్పుడే మనిషి పరిపూర్ణుడు అవుతాడు.మనం ఇప్పుడు కృత్రిమ మేధస్సు (ూ×) యుగంలో ఉన్నాం. కానీ విచిత్రంగా అజ్ఞానం కూడా కొత్త రూపు సంతరించుకుంది. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్, విషపూరిత వదంతులు మనవాళ్ళు పంపారు కదా అని నమ్మేస్తున్నాం. లక్షల లైకులు వచ్చాయి కాబట్టి అది నిజమే అనుకోవడం నేటి తరం చేస్తున్న పెద్ద తప్పు. ఇది నమ్మకం పేరుతో సాగుతున్న అతిపెద్ద అజ్ఞానపు జాతర.వారు చెప్పారు ,అందరూ నమ్ముతున్నారు అనే సూత్రాల మీద బ్రతికే సమాజం మేధోపరంగా దివాళా తీస్తుంది. ప్రతి విషయాన్ని తర్కంతో చెక్కకుండా నమ్మడం అంటే, మన అజ్ఞానాన్ని మనం అలంకరించుకోవడమే.ప్రస్తుత యువతరం ముందున్న అతిపెద్ద సవాలు నమ్మకాలను పరీక్షించడం. మీ తల్లిదండ్రులు చెప్పారనో, మీ మత గ్రంథాల్లో ఉందనో ఏ విషయాన్నీ గుడ్డిగా స్వీకరించకండి. వారిపై గౌరవం ఉంచండి, కానీ సత్యాన్ని అన్వేషించే హక్కును మాత్రం వదులుకోకండి.నమ్మకం ముందు, ప్రశ్న తర్వాత కాదు.ప్రశ్న ముందు, నిరూపణ తర్వాత, అర్థమైతేనే నమ్మకం ఇదే మన నినాదం కావాలి.మన తెలుగు సంస్కృతిలో ఆది శంకరాచార్యుల వంటి మేధావులు వివేకం గురించి ఎంతో గొప్పగా చెప్పారు. ఏది నిత్యం, ఏది అనిత్యం అని తెల్చుకోగలిగే బుద్ధే నిజమైన సంపద. ప్రశ్నించడం అంటే తిరుగుబాటు చేయడం కాదు, సత్యాన్ని గౌరవించడం.నమ్మకం అజ్ఞానాన్ని పెంచుతుందా? అంటే ఏ నమ్మకం అయితే మనల్ని అన్వేషించకుండా ఆపేస్తుందో, ఏ నమ్మకం అయితే పక్కవాడిని ద్వేషించమని చెబుతుందో, అది కచ్చితంగా అజ్ఞానాన్ని పెంచుతుంది. కానీ, ఏ నమ్మకం అయితే మనలో జ్ఞాన దాహాన్ని కలిగిస్తుందో, అది మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దుతుంది.ఆకాశంలో మెరిసే నక్షత్రాలను చూడటానికి చీకటి (నమ్మకం వంటి గంభీరత) అవసరమే. కానీ ఆ నక్షత్రాల దిశగా ప్రయాణించాలంటే మనకు వెలుతురు (జ్ఞానం) కచ్చితంగా ఉండాలి. ప్రశ్నించడం నేర్చుకున్న రోజే మన సమాజం నిజమైన విముక్తిని పొందుతుంది. మన ఆలోచనలు పదును దేలాలి, మన వివేకం మేల్కొనాలి. అప్పుడే ఈ అజ్ఞానపు అంధకారం వీడి, నవ సమాజపు జ్ఞానజ్యోతి వెలుగుతుంది.గుర్తుంచుకోండి, గమ్యం చేరాలంటే నమ్మకం కావాలి, కానీ ఆ గమ్యం సరైనదా కాదా అని తెలుసుకోవడానికి జ్ఞానం తప్పనిసరి!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169



# కుంట్ల గూడెం లో చేనేతలకు ప్రత్యేక వైద్య శిబిరం

### చేనేత కార్మికులు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...

### గ్రామ సర్పంచ్ ఏ నరేష్..మండల వైద్యాధికారి సిహెచ్ కాటంరాజు

**చౌటుప్పల్,ఏప్రిల్ 21, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, తంగడపల్లి గ్రామ పరిధిలోని కుంట్ల గూడెం గ్రామంలో చేనేత సహకార సంఘ భవనంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులకు, ప్రజలకు మంగళవారం మండల వైద్యాధికారి సిహెచ్ కాటం రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ అన్నలపు నరేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. చేనేత కార్మికులకు, ప్రజలకు ప్రత్యేక వైద్య నిపుణులు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ... చేనేత కార్మికులు ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సిహెచ్ కాటంరాజు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు మిర్యాల గోవర్ధన్, శ్రీనివాసరావు, బాల మోహన్ రెడ్డి, వైద్య నిపుణులు, గుండు వెంకటేశం, గుండు లక్ష్మణ్, వి. అనిల్ కుమార్, మిరియాల అంజమ్మ, సంఘం కార్యవర్గ సభ్యులు, ఆశాలు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 9వ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 9 వ వార్షికోత్సవ కరపత్రాలను సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్ , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రొయ్యల శంకర్ , జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కందికట్ల లక్ష్మయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు అండగా ఉండాలని కోరారు.ఏప్రిల్ 28 వ తేదీన భువనగిరి పట్టణ కేంద్రంలోని మద్ది నర్సింహారెడ్డి గార్డెన్లో 9వ వార్షికోత్సవ మహాసభ నిర్వహిస్తున్నామని జిల్లాలోని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు హాజరై 9వ వార్షికోత్సవ మహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ , మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , జిల్లా ఎస్ పి ఆకాంక్ష్ యాదవ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ , జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎలె బాలక్రిష్ణ , స్థానిక మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ , జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి, తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బి ఎల్ నారాయణ , మండల గౌరవ అధ్యక్షులు ఆలేపు ప్రసాద్ , మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్ , జిల్లా నాయకులు అంబటి రాజయ్య , మండల ప్రచార కార్యదర్శి మస్కు నరేందర్ , మండల కమిటీ సభ్యులు అత్రి , లక్ష్మణ్ , నాగరాజు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం డిమాండ్





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని వడ్లను వెంటనే కొనుగోలు చేయాలనీ సిపిఎం ఆత్మకూరు(ఎం)మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు. ఆత్మకూరు(ఎం)మండలం ఖపురాయపల్లి గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పోసిన ధాన్యపు రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మార్కెట్లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత 20 రోజులుగా రైతులు ధాన్యాన్ని కోసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించారని నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా వడ్లను కొనుగోలు చేయాలనీ వ్యవసాయ అధికారి సెలక్షన్ చేసిన వెంటనే రైస్ మిల్లు యజమానులు తీసుకోవాలని వ్యవసాయ అధికారి చూసాక కూడా రైస్ మిల్లు యజమానులు గతంలో తేమ మరియు తాలు వంకతో బస్తాకి కిలో నుండి రెండు కిలోల వరకు వడ్లను తీసివేస్తున్నారని రైస్ మిల్లుల దోపిడీని అధికారులు అరికట్టాలని వారు అధికారులను కోరారు. అకాల వర్షాలు వచ్చి రైతులకు ఇబ్బందులకు గురి చేయకముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేయడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగదని, ఐకేపీ కేంద్రాల్లో రైతులకు కూలీలకు కనీస వసతులు లేవని అయన విమర్శించారు. ఐకేపీ కేంద్రాల్లో వెంటనే మంచి నీళ్లను ఏర్పాటు చేయాలనీ అదేవిదంగా కొన్ని సంవత్సరాలుగా రైతులకు రావలసిన హమాలీ మరియు సుత్లి డబ్బులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కాలయాపన చేయకుండా ప్రభుత్వ మార్కెట్లను ప్రారంభించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి పోనగాని బిక్షపతి,పిల్లలమరి సీతారాములు,కరుణాకర్ రెడ్డి, దేవరపల్లి శంకర్ రెడ్డి,కప్ప మచ్చగిరి,గాదగాని మల్లేశం, రామ్ రెడ్డి,పిచ్చమ్మ,పద్మ, మంగమ్మ,లక్ష్మమ్మ,కే మంగమ్మ, వీరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ పై దుష్ప్రచారం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** బీజేపీ రాజకీయ లబ్ధి కోసమే మహిళా బిల్లుతో పాటు పునర్విభజన బిల్లును కూడా ప్రవేశపెట్టి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేందుకు ద్రోహం తలపెట్టిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఉత్తరాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన అక్కడ ఎక్కువ ఎంపీ సీట్లను పెంచి తక్కువ జనాభా ఉన్న దక్షిణాది రాష్ట్రాల అధికారాన్ని దెబ్బతీయడం కోసం మహిళా బిల్లు మిషతో పునర్విభజన బిల్లును ఆమోదం చేయించాలని భారీ కుట్రకు మోడీ ప్రభుత్వం పూనుకుంటే కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ మహిళలకు వ్యతిరేకమంటూ దుష్ప్రచారం చేస్తున్న బీజేపీ అసలు మహిళలకు రిజర్వేషన్ కల్పించిందే రాజీవ్ గాంధీ హయాంలో అన్న విషయాన్ని తెలుసుకోవాలని ఆయన చెప్పారు. ప్రతిభా పాటిల్, మీరా నాయర్ వంటి మహిళలను రాష్ట్రపతి, స్పీకర్ పదవులకు ఎంపిక చేసిన ఘనత కాంగ్రెస్ దేనిని అన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు ప్రధాన మంత్రులుగా ఉన్నప్పుడు మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన చరిత్ర కాంగ్రెస్ కు ఉన్నదని ఆయన తెలిపారు. బీజేపీని నమ్మే పరిస్థితిలలో ప్రజలు లేరని అన్నారు. ఎక్కువ స్థానాలను ఉత్తరాదిలో పెంచుకోవడం ద్వారా మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావాలన్న బీజేపీ కుట్రలను కాంగ్రెస్ సాగనివ్వదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు.

# స్మార్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త మెరుగు మధుకు ఘన సన్మానం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ ఐఐటి క్యాంపస్లో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ( బి స్మార్ట్) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మిర్యాల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త మెరుగు మధుకి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్ సి ), హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ సలహా మండలి సభ్యునిగా నియమితులైన శుభ సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా విద్యా రంగంలో విశేష సేవలందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన వారికి ఈ బాధ్యతలు దక్కడం యాదాద్రి భువనగిరి జిల్లాకు గర్వకారణంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ జిల్లా కోశాధికారి ఎస్ ప్రభాకర్ రెడ్డి, యాదయ్య, చంద్రశేఖర్, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇసుకను మన ఇసుక వాహనం ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవాలీ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా మన ఇసుక వాహనం (ఎంఐవి)ద్వారా ఆన్లైన్లో ఇందిరమ్మ ఇళ్లకు, స్వంత ఇంటి అవసరాలకు మరియు ప్రభుత్వ పనుల నిమిత్తం బుకింగ్ చేసుకొని పొందగలరని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (7) ఇసుక రీచులను గుర్తించడం జరిగింది. ఇట్టి రీచులు గుండాల, అడ్డగూడూరు, మోత్కూరు మరియు మోటకొండూరు మండలాలలో కలవని తెలిపారు. ఇసుక బుకింగ్ మరియు సరఫరా ఆన్లైన్ విధానంలో జరగాలని, మాన్యువల్ విధానానికి స్వస్తి పలకాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం, జిల్లాలో ఇసుక సరఫరాకు ఆన్లైన్ విధానం ద్వారానే రూపొందించడం జరిగిందని తెలిపారు. మీ సేవ లేదా ఇంటర్నెట్ షాపుల నుంచి ఒఒఒ.ఝఱఅంబఝుఝుష్టుఱఎ.ఏశీఎ వెబ్సైట్ ద్వారా మరియు స్మార్ట్ ఫోన్ నుంచి మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ద్వారా ఇసుక అవసరం ఉన్న వారు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకొని పొందవచ్చునారు. ఈ సందర్భంగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు మ్యానువల్ విధానాన్ని నిషేధిస్తూ జిల్లాలో పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఇసుక బుకింగ్ మరియు రవాణా జరిగేలా మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. దీనివల్ల ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం ఉండదన్నారు. ఇసుక రీచ్ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా ఇసుక సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే, ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కావున అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, స్వంత ఇంటి నిర్మాణం కొరకు మరియు ప్రభుత్వ నిర్మాణాలలో అవసరమైన ఇసుకను మన ఇసుక వాహనం (ఎంఐవి)ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకొని పొందగలరని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కొరకు ఇసుకను ఎలాంటి చార్జీలు లేకుండా ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ఈ సమాచారంను జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించాలని , సంబంధిత అధికారులకు సూచించారు.



# ఘనంగా అరణ్యేశ్వర వనదుర్గ అమ్మవారి కళ్యాణ మహోత్సవం

## పాల్గొన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 21:** మునిపల్లి మండల పరిధిలోని శ్రీ అరణ్యేశ్వర వనదుర్గ అమ్మవారి ఆలయంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పండితులు మరియు పెద్దల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ అమ్మవారి కల్యాణం వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రేమలత, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. నవాజ్, మునిపల్లి మండల అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్, సీనియర్ నాయకుడు సుధాకర్ లు పాల్గొన్నారు. వారు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు స్వీకరించారు. కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు తీర్చుకోవాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులకు దైవానుగ్రహం చేకూరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

# ఏది చెప్తే అది రాస్తారా..?' ఉపసర్పంచ్ అహంకారపూరిత వ్యాఖ్యలపై భగ్గుమన్న విలేకరులు..!

### తక్షణమే బేషరతు క్షమాపణ చెప్పకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని జర్నలిస్టుల కఠిన హెచ్చరిక.





**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** పత్రికా స్వేచ్ఛపై దాడికి దిగితే సహించేది లేదని గొల్లపల్లి మండల జర్నలిస్టులు భగ్గుమన్నారు. గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట ఉపసర్పంచ్ సోషల్ మీడియా వేదికగా విలేకరులను ఉద్దేశించి చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఇటీవల జరిగిన మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్ష ఎన్నికల పరిణామాలను ప్రస్తావిస్తూ.. "ఏది చెప్తే అది రాస్తారా?" అంటూ సదరు ఉపసర్పంచ్ తన అక్కసును వెళ్లగక్కడంపై జర్నలిస్టు సంఘాలు అగ్గిమీద గుగ్గిలమవుతున్నాయి.

**మీడియాను కించపరిస్తే ఖబడ్దార్..!**

ప్రజాస్వామ్యానికి నాలుగో మూలస్థంభమైన మీడియాను, జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని విలేకరులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తుతూ, ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగకుండా నిష్పాక్షికంగా వాస్తవాలను సమాజం ముందు ఉంచుతున్న జర్నలిస్టులను కించపరచడం సదరు ఉపసర్పంచ్ అజ్ఞానానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మీడియా పట్ల ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా, హుందాగా వ్యవహరించాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సోషల్ మీడియాలో పెట్టిన ఈ వివాదాస్పద పోస్టుతో విలేకరుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సదరు ఉపసర్పంచ్ వెంటనే తన పోస్టును వెనక్కి తీసుకుని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తన అహంకారాన్ని ఇలాగే ప్రదర్శిస్తే మాత్రం, ప్రజా క్షేత్రంలోనే తగిన గుణపాఠం చెబుతామని, భవిష్యత్తులో తీవ్ర స్థాయి ఆందోళనలకు దిగుతామని జర్నలిస్టులు మూకుమ్మడిగా ఒక గట్టి హెచ్చరిక జారీ చేశారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్సైట్కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# యువతను మత్తులో దించి అధికారం చెలాయిస్తున్న రాజకీయ నేతలు

## ప్రగతిశీల యువజన సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలో కోలా లక్ష్మీ నారాయణ






**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** దేశంలో,రాష్టంలో విచ్చలవిడిగా గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం అమ్మకాలు సాగుతుంటే చోద్యం చూస్తూ యువతనుఆ మత్తులో మునిగేలా చేసి, రాజకీయ నేతలు తమ ప్రభుత్వాల వైఫల్యాలను కప్పిపుచ్చుతున్నాయని ప్రగతిశీల యువజన సంఘం పి.వై. ఎల్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీ నారాయణ అన్నారు.పి.వై.ఎల్. యాదాద్రి-భువనగిరి జిల్లా 9వ మహాసభను పోచంపల్లి పట్టణ కేంద్రంలోని రమాదేవి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. మహాసభ ముందు బిగిపిడికిలి జండాను సంఘం జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్ ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కోలా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ?నేటి పాలకులు యువతను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాల్సింది పోయి, వారిని మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల ఊబిలోకి నెట్టి తమ అధికారాన్ని కాపాడుకుంటున్నారని, యువత ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయేలా చేసి, మత్తులో ముంచి పాలన సాగించడం పాలకుల కుట్రలో భాగమే అని, దేశంలో నిరుద్యోగం రికార్డు స్థాయికి చేరుకున్నా, ఉపాధి అవకాశాలు కల్పించకుండా కేవలం ఎన్నికల సమయంలో దొంగ హామీలతో యువతను మోసం చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, నోటిఫికేషన్ల జాప్యంతో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయని,?ఈ విపత్కర పరిస్థితుల్లో యువతరం మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైంది. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా, పాలకుల తప్పుడు వాగ్దానాలను నిలదీయాలనీ, కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, తమ హక్కుల కోసం క్షేత్రస్థాయిలో ఐక్యంగా పోరాడాలనీ, విద్యావంతులైన యువత రాజకీయాల్లోకి రావడం లేదా కనీసం రాజకీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, ప్రశ్నించే గొంతుకగా మారాలనీ, దేశ ప్రగతి యువత శ్రమశక్తిపైనే ఆధారపడి ఉందని గుర్తించి, వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తు కోసం సిద్ధం కావాలనీ, ?యువత ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)నిరంతరం రాజీలేని పోరాటం చేస్తోందని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, యువతను పట్టిపీడిస్తున్న మత్తు పదార్థాలను అరికట్టాలని, ఉచిత వైద్యం మరియు ఉపాధిని ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, పి.వై. ఎల్. యువకులుగా పాలకుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా, యువతను చైతన్యపరుస్తూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని, ఈ మహా సంగ్రామంలో యువతరం పెద్ద ఎత్తున కలిసిరావాలని, మన హక్కులను పోరాడి సాధించుకుందామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ మహాసభల్లో ఏ.ఐ.కె.ఎం.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్దన్, పి.వై. ఎల్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, కోశాధికారి డి.రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, కోశాధికారి పగడాల శివ, పి.డి.ఎస్.యూ.జిల్లా కార్యదర్శి ఆర్.ఉదయ్, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు జి. నాగరాజు, గోరుగంటి ముత్యాలు, బాలకృష్ణ, పోతగాళ్ల నర్సింహ, సర్వన్, వెంకటేష్, మల్లేష్, సుధాకర్, ఆకుల కృష్ణ, శికిలం వెంకటేష్, మామిడాల భాను, గోరుగంటి నవీన్, శ్రీనాథ్, శివ, పాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## కొండపురం గ్రామంలో బడిబాట కార్యక్రమం

### నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తిరెడ్డిగూడెం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కొండాపూర్ గ్రామములో మంగళవారం రోజున "బడిబాట కార్యక్రమం " నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తిరెడ్డిగూడెం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ముతిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ బుడిగె బాలరాజు,గ్రామ ఉపసర్పంచ్ మంచాల వెంకన్న, గ్రామ పెద్దలు చాడ శశిధర్ రెడ్డీ, పాఠశాల శ్రేయోభిలాషులు గంధమల్ల పాండు,జర్నలిస్ట్ భరత్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషణపక్షం వేడుకలు

### అంగన్వాడీల్లో చిన్నారులను చేర్పించాలి

### పోషకాహారం వలననే సంపూర్ణ ఆరోగ్యం

### అవగాహన కల్పించిన సూపర్వైజరు అంగన్వాడీ టీచర్





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో మంగళవారం రోజు పోషనపక్షం గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పసిపిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని ముప్పై నెలలు నిండిన ప్రతి చిన్నారిని తప్పనిసరి అంగన్వాడీలో చెర్పించాలని సెక్టార్ సూపర్వైజరు తల్లులకు సూచించారు.పోషనపక్షం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం గురించి మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచి పిల్లలకు పోషకాహారం అందిస్తే పిల్లలు భవిష్యత్తులో ఏలాంటి అనారోగ్యాలకు గురికాకుండా మంచి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.పోషకాహారం అందించడంలో అంగన్వాడీలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు.అంగన్వాడీలో ప్రతిరోజు పిల్లలు నేర్చుకుంటున్న అక్షరాభ్యాసం ఆటపాటలను ప్రదర్శించారు. తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఆయా నస్రీన్, గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## వాసవి జయంతి ఉత్సవాల ఆహ్వానశీ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** వాసవి జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రోజు శ్రీ కన్యకా పరమేశ్వరి శివాలయ నిర్మాణ స్థలంలో తేదీ: 26-4-2026 ఆదివారం నాడు జరిగే "" వాసవి మాత "" జయంతి ఉత్సవాలకు హోమం, పూజా,సంస్కృతిక శోభా యాత్రలకు రావలసినదిగా స్థల దాత పొద్దుటూరి శోభారాణి వెంకటేష్ గుప్త ఆధ్వర్యంలో వైశ్య సంఘము పెద్దలు,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి,మాజీ ఎంపీ సర్వే సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ దయానంద్ ని కలిసి బోడుప్పల్ వాసవి నగర్లో తేదీ:26.4.2026 న జరిగే ఉత్సవాలకు రావలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందించి మంచి దైవ కార్యక్రమం కావునా తప్పకుండ వస్తాం అని స్థల దాత వెంకటేష్ గుప్తాని అభినందించి నారు.



## ఈత సరదా విషాదంగా మారకూడదు.. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు!

### పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి: జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** వేసవి సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ (ఐపీఎస్) సూచించారు. ఈత సరదా విషాదంగా మారకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే మైనర్ల చేతికి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు.?చెరువులు, కాలువల వద్దకు వెళ్లకుండా గమనించాలి..వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఉండటంతో పిల్లలు, యువకులు ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువల వద్దకు వెళ్లే అవకాశం ఉందన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణనష్టం జరిగే ముప్పు ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈత నేర్చుకునే వారు తప్పనిసరిగా తల్లిదండ్రుల సమక్షంలోనే నేర్చుకోవాలని స్పష్టం చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఊహించని ప్రాణనష్టానికి దారితీస్తుందని హెచ్చరించారు.?మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు..జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌పై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని ఎస్పీ తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల, వారు సరైన డ్రైవింగ్ అనుభవం, అవగాహన లేకుండా మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల ప్రమాదానికి గురైన వారితో పాటు, ఎదుటి వ్యక్తులు కూడా ప్రాణాలు కోల్పోతుండటంతో రెండు కుటుంబాలు తీరని శోకంలో మునిగిపోతున్నాయని గుర్తుచేశారు.ఇకపై మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడినా, లేదా ఏదైనా ప్రమాదానికి గురైనా ఉపేక్షించేది లేదని, ఆ వాహన యజమాని (తల్లిదండ్రుల)పై కఠినంగా కేసులు నమోదు చేస్తామని ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు.

## ప్రగతి నగర్ వాసులకు అలర్ట్

### నేడు 3 గంటల పాటు పవర్ కట్

నిజాంపేట్, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్): ప్రగతి నగర్ పరిధిలో 11 కేవీ టవర్ల ఏర్పాటు, లైన్ స్ట్రింగింగ్ పనుల కారణంగా బుధవారం (ఏప్రిల్ 22న) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ సాయి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంతి హిల్స్ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అయ్యే 11 కేవీ లేక్ వ్యూ ఫీడర్ పరిధిలో ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు కరెంట్ పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీని ప్రభావంతో లేక్ వ్యూ కాలనీ, పంచవటి అపార్ట్‌మెంట్స్, సాయిబాబా ఆలయ పరిసరాలు, ఎన్‌టీఆర్ పార్క్, విజేత సూపర్ మార్కెట్ తదితర సమీప ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వివరించారు. కావున విద్యుత్ కోత సమయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాల నివాసితులు, వినియోగదారులు ముందుస్తుగా తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు.

## ప్రయాణికుల సౌకర్యాలపై ఎంపీ వంశీకృష్ణ దృష్టి

### మంచిర్యాల స్టేషన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

### అమృత్ భారత్ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

### ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాల కల్పనపై సూచనలు



**మంచిర్యాల, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రయాణికుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం మంచిర్యాల రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఆయన, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను సవివరంగా పరిశీలించారు.పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేసిన ఎంపీ, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు సురక్షితమైన, ఆధునిక వసతులు అందించడమే లక్ష్యమని తెలిపారు.స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీరు, కూర్చునే సదుపాయాలు, లైటింగ్, పార్కింగ్ వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని సూచించారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రయాణికుల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ వార్షికోత్సవం





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ ఆవరణలో ప్రైమరీ మరియు హై స్కూల్ వార్షికోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. కన్నుల పండువగా సాగిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా కేతేపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మమత మరియు యోగా గురువు యోగేశ్వర్ గురూజీ హాజరయ్యారు.?ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో వార్షికోత్సవాలు దోహదపడతాయని అన్నారు. "చిన్న వయసు నుంచే పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అద్భుతమని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ కీలక పాత్ర పోషిస్తోంది" అని పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు మరియు యోగేశ్వర్ గురూజీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో గురువుల పాత్ర ప్రధానమైనదని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని, అతిగా పిల్లల్ని గారాబం చేయకూడదని అది విద్యార్థుల తిరోగతికి కారణం అవుతుందని నిరంతరం తమ పిల్లల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ఉండాలని సూచించారు.?వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. విద్యార్థిని విద్యార్థులు రకరకాల నృత్యాలు, ఏకపాత్రాభినయాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం సందర్భంగా అపెక్స్ మరియు ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్లలో వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన గోలి రిషిక (3వ తరగతి), గోరిగ నిహారిక (4వ తరగతి), జాతీయ స్థాయి 2వ ర్యాంక్.శివరాత్రి కీర్తి (4వ తరగతి), గొంగళ్ళ మణికంఠ (9వ తరగతి), జాతీయ స్థాయి 3వ ర్యాంక్.శివరాత్రి సంజయ్ భార్గవ్ (6వ తరగతి), రాష్ట్ర స్థాయి 1వ ర్యాంక్ తడూరి బబిత (3వ తరగతి), పున్న హర్ష సాయి (6వ తరగతి), రాష్ట్ర స్థాయి 3వ ర్యాంక్ జిల్లా శాశ్వత్ తేజ (6వ తరగతి) రాష్ట్ర స్థాయి 7వ ర్యాంక్ వారికి మెమొంటోనీ బహుకరించారు అలాగే పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ తిరుగుల మల్లికార్జున్ కి రాష్ట్ర గవర్నర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో "ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం" లభించడం పాఠశాలకు గొప్ప గౌరవంగా అభివర్ణించారు.

**వివేకనంద మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు**

తమ పిల్లల ప్రతిభను చూడటానికి తల్లిదండ్రులు భారీ సంఖ్యలో తరలివచ్చరు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అస్మా, మల్లేష్, నాగరాజు, ముత్యాలు, సాయి, విద్యాసాగర్, సుధారాణి, అనిత, సునీత, శాంతి,రాజేశ్వరి,సరిత పారిజాత, గాయత్రి, ఉమా తదితరు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 22-4-2026





## పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన మానుక భరత్ యాదవ్



గండిపేట(క్రైం మిర్రర్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సనత్‌నగర్‌లో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2026 పోటీలలో శంషాబాద్‌కు చెందిన యువకుడు మానుక భరత్ యాదవ్ సత్తా చాటాడు. తెలంగాణ రాష్ట్ర సబ్-జూనియర్స్ (బాలురు, బాలికలు), మాస్టర్స్ (పురుషులు, మహిళలు) విభాగాల్లో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలు అట్టహాసంగా నిర్వహించగా, ఇందులో పాల్గొన్న భరత్ యాదవ్ అద్భుత ప్రతిభ కనబరిచాడు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని యాదవ్ ఫిట్నెస్ జోన్ అండ్ జిమ్‌కు చెందిన మానుక భరత్ యాదవ్ 74 కేజీల విభాగంలో పవర్ లిఫ్టింగ్ చేసి బంగారు పతకం సాధించడమే కాకుండా "జూనియర్ స్ట్రాంగ్ మెన్ ఆఫ్ తెలంగాణ" బిరుదును కూడా కైవసం చేసుకున్నాడు.ఇదే పోటీల్లో జి. భరత్ 93 కేజీల విభాగంలో బంగారు పతకం, నవరత్న కాలియా 105 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు. బి. బద్రీనాథ్ 66 కేజీల విభాగంలో రజత పతకం గెలుచుకోగా, భార్గవ్ రాజ్ 66 కేజీల విభాగంలో కాంస్య పతకం, కె. వివేక్ 59 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించి ప్రతిభ చాటారు.ఈ సందర్భంగా యాదవ్ ఫిట్నెస్ జోన్ అండ్ జిమ్ కోచ్ లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూ మానుక భరత్ యాదవ్ రాష్ట్ర స్థాయిలో జూనియర్ స్ట్రాంగ్ మెన్ టైటిల్ సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. అలాగే మరో ఐదుగురిలో ఇద్దరు బంగారు, ఒకరు రజత, ఇద్దరు కాంస్య పతకాలు సాధించడం శంషాబాద్‌కు మరింత ప్రతిష్ట తీసుకువచ్చిందని పేర్కొన్నారు. విజేతలందరికీ అభినందనలు తెలియజేశారు.

# దోతిగూడెం అంతమ్మగూడెం గ్రామాలలో ఉన్న కెమికల్ పరిశ్రమలను ఎత్తివేయాలి



## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21:** దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాలలోని ప్రజల ప్రాణాలను బలిగొంటున్న కెమికల్ పరిశ్రమలను తక్షణం తోలగించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.మంగళవారం పోచంపల్లి మండలం పరిధిలోని దోతిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రసాయన పరిశ్రమలు తోలగించాలని నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కెమికల్ పరిశ్రమల వ్యర్థాలు భూమిలోకి చేరి నీళ్లలో కలిసి భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కలుషితం వల్ల తాగు నీటి సమస్యతో పాటు ప్రజలు ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిశ్రమల కాలుష్యం వల్ల ప్రజలకు క్యాన్సర్ మరియు చర్మ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు ఇతర తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. మరోపక్క వ్యవసాయం కూడా దెబ్బతిని పంట నష్టం జరుగుతుందని అన్నారు. దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాలలో 200 ఎకరాలకు పైగా రైతులు ప్రతీ పంటకు పంట నష్టపోతున్నారని అన్నారు. ఈ కెమికల్ పరిశ్రమల వల్ల పాడి రైతులు, కూరగాయల రైతులు, పండ్ల తోటల రైతుల తోపాటు గీత కార్మికులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిశ్రమల వల్ల నిత్యము ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తమ జీవనోపాధి, జీవితాలనే కోల్పో వస్తుందని ఆందోళన చెందుతున్నారని నర్సింహ తెలిపారు. పరిశ్రమల యజమానులు పరిశ్రమలలో నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చిన రీతిగా వాయు కాలుష్యాన్ని, జల కాలుష్యాన్ని చేస్తున్నారని దీనిని నియంత్రించవలసిన తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. తక్షణం ఈ రెండు గ్రామాల్లో ఉన్న 11 రసాయన పరిశ్రమలను ఎత్తివేయాలని లేకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని నర్సింహ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మాజీ మండల కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు పాల్గొని మాట్లాడగా ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి ముద్దం సత్తయ్య, సీపీఎం నాయకులు గుర్రం రామచంద్రారెడ్డి, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, పగిళ్ళ వేణుగోపాల్ రెడ్డి, యాస మల్లారెడ్డి, పగిళ్ల పాండురెడ్డి, చుక్క రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శికి మెమోరండం ఇచ్చినారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

### ఎస్టిపిపిలో అగ్నిమాపక సేవా వారోత్సవాలు



**జైపూర్ ఏప్రిల్ 21(క్రైమ్ మిర్రర్) :** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని అగ్నిమాపక కేంద్రంలో మంగళవారం జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలు-2026 ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం (పీసీఎస్ ఓ ఓఅండ్ ఎం)గా ఎస్టిపిపి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎం. మదన్మోహన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటులో భద్రతా ప్రమాణాల పాటింపు ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు.అగ్ని ప్రమాదాల పట్ల నిర్లక్ష్యం ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు.వారోత్సవాల ద్వారా ఉద్యోగుల్లో అవగాహన పెంపొందించి ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రజల్లో కూడా అగ్ని భద్రతపై చైతన్యం కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు.అనంతరం అగ్నిమాపక సిబ్బంది వివిధ రకాల అగ్ని ప్రమాదాలపై ప్రదర్శనలు నిర్వహించారు.ఆయిల్, గ్యాస్,ఎల్పీజీ మంటలను అదుపు చేసే విధానాలను డెమో ద్వారా వివరించారు. ట్రై కలర్ వాటర్ డెమో, వాటర్ బ్రాంచ్ వినియోగం, ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వినియోగంపై అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో సూచనలు ఇచ్చారు.ఈ ఏడాది వారోత్సవాల థీమ్ 'సురక్షిత పాఠశాల, సురక్షిత ఆసుపత్రి,అగ్ని భద్రతపై అవగాహన ఉన్న సమాజం -- ఐక్యంగా అగ్ని నివారణ'గా నిర్వహించారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ అధ్యక్షుడు డి. పంతులు,పవర్ మెక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్,డీజీఎంలు శ్రీధర్, శివప్రసాద్,మహేందర్, జనగామ శ్రీనివాస్, కిరణ్ బాబు, సేఫ్టీ అధికారులు పులి సురేష్,శ్రవణ్ కుమార్, రమేష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు

## కాటేదాన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని కాటేదాన్, మైలాదేవ్‌పల్లి డివిజన్‌ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ, గుమ్మడి కుమార్‌లు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆదేశాల మేరకు కాటేదాన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హైడ్రా అంటే పేదల ఇండ్లను కూల్చుడేనా..? రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే... వచ్చిన మొదటి రోజే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తాం... జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో కేసిఆర్ వెల్లడించిన శుభ సందర్భంగా రెండు డివిజన్‌ల నాయకులు, కార్యకర్తలు కోలహాలంగా కేసిఆర్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం పరివాహక ప్రాంతంలో మూసీ సుందరీకరణ డ్రామాతో పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేతల పై నిరంతరం పోరాటం సాగించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి తనదైన శైలిలో ప్రజా పక్షాన నిలిచిన తీరు యాతవ్ తెలంగాణ అబ్బురపరిచేలా ఉందన్నారు. వారి పోరాట పటిమకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మొదలుకోని సబితాఇంద్రారెడ్డి, హరీష్‌రావు, అనేక దఫాలుగా పర్యటించి మూసీ పరివాహక ప్రాంతంలో పేదల ఇళ్లను కూల్చివేసే హైడ్రాను అడ్డుకున్న తీరు హర్షనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఇదే విషయంపై సోమవారం జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ హైడ్రా పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే మొదటి సంతకంతోనే హైడ్రాని ఎత్తి అవతల పడేస్తామన్నారు. పేదల ఇండ్లు కూల్చుడేనా హైడ్రా పని..? మేము అధికారంలోకి ఉన్నపుడు 3.5 లక్షల పేదల కుటుంబాలకు పట్టాలు ఇచ్చాం, ఇప్పుడేమో కనీసం పిల్లల పుస్తకాలు కూడా తీసుకోనివ్వకుండా ఇండ్లు కూలుస్తున్నారన్నారు. భూములు కబ్జా చేయడానికి మూసీ నది దగ్గరున్న పేదల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారన్నారు. హైడ్రా అంటే పేదల కొంపలను కూల్చుడేనా... రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే వచ్చిన మొదటి రోజే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తాం, మూసీ పేరుతో 15 వేల పేదల ఇండ్లు కూలగొడతారా...? ఇదంతా భూములు కబ్జా పెట్టి రియల్ ఎస్టేట్ దందా, దోపిడి కోసమే అని కేసిఆర్ అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌ముదిరాజ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యోజన అధ్యక్షులు అక్కెం రాఘవేందర్‌యాదవ్, రాజేష్‌యాదవ్, ఏర్వ సరిత మహేష్ నేత, తిరుపతిరెడ్డి, యాదయ్య, కొంపల్లి జగదీష్ నేత, వెంకటరమణ, మైసిరెడ్డి, ఆప్కో రాజు, బాలరాజుయాదవ్, సునీల్, రాజ్‌కుమార్, అశోక్‌కుమార్, ఈర్లపల్లి ప్రవీణ్, అనిల్, సింహాచలం, నరేష్‌యాదవ్, మల్లేష్, సంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్, నరేష్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# నింగి కెగిసిన నీలి తార శాంతకుమార్ కి నీల్ సలాం





**బహుజన యోధుడు సాదెల్లి శాంతకుమార్ ఇకలేరు**

**తన జీవితాన్ని బహుజన సిద్ధాంతాల కోసం అంకితం**

**గుండెపోటుతో ఆయన సోమవారం రాత్రి మృతి చెందిన బి ఎస్పి సీనియర్ నేత**

**కన్నీటి వీడ్కోలు పలికిన దళిత, బహుజన వాదులు**

**30 ఏళ్ళు గా పేదల, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి**

**నాగులపల్లిలో అలుముకున్నా విషాద ఛాయలు**

**బంధువుల, ఆత్మీయులు రోదనల మధ్య అంత్యక్రియలు**

**భారీగా పాల్గొన్న దళిత, బహుజన వాదులు, నాయకులు**



**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 21:** బహుజన సమాజ పార్టీ తొలి తరానికి చెందిన అంకితభావ నాయకుడు సాదెల్లి శాంతకుమార్ అకస్మాత్తుగా కన్నుమూయడం బహుజన వాదుల హృదయాలను ముక్కలుచేసింది. గుండెపోటుతో ఆయన సోమవారం రాత్రి మృతి చెందడం కుటుంబ సభ్యులతో పాటు ఆయనను ఆదర్శంగా భావించిన అనేక మందిని శోకసంద్రంలో ముంచేసింది. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని నాగులపల్లి గ్రామం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. సాధారణ కుటుంబంలో జన్మించిన శాంతకుమార్, తన జీవితాన్ని బహుజన సిద్ధాంతాల కోసం అంకితం చేశారు. దాదాపు 30 సంవత్సరాలుగా పేదలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన, అనేక మందికి ఆశాకిరణంగా నిలిచారు. ఆయన బీఎస్పీ పార్టీలో ఎంతో చురుకుగా పనిచేశారు. పార్టీలో అనేక పదవులు చేపట్టారు. ఆయన మాటలో ధైర్యం, అడుగులో నిబద్ధత, హృదయంలో బహుజనుల పట్ల అపారమైన ప్రేమ ఉండేదని సహచరులు కన్నీళ్లతో గుర్తుచేసుకున్నారు. శాంతకుమార్ మృతి వార్త వినగానే పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు నాగులపల్లికి చేరుకుని, ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. "ఇంకా మాతో ఉండాల్సిన మన నాయకుడు ఇలా వెళ్లిపోవడం నమ్మశక్యం కావడం లేదు" అంటూ పలువురు భావోద్వేగానికి లోనయ్యారు. గ్రామం అంతా నిశ్శబ్దంగా మారి, ప్రతి ఇంట్లో దుఃఖ వాతావరణం అలుముకుంది.స్వగ్రామం నాగులపల్లిలో నిర్వహించిన అంత్యక్రియలు కన్నీటి వీడ్కోలుగా మారాయి. దళిత నాయకులు, కార్యకర్తలు ఆయన భౌతికకాయనికి నీలి రంగు జండాలు కప్పి నీల్ సలాం చేశారు. బహుజన గాయకులు పాటలు పాడి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యుల రోదనలు, సహచరుల కన్నీళ్లు హృదయాలను కలిచివేశాయి. బహుజన నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, బీఎస్పీ శ్రేణులు భారీగా పాల్గొని ఆయనకు తుదివీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... "శాంతకుమార్ లాంటి నిజాయితీ గల నాయకుడు అరుదు. ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేం. ఆయన చూపిన మార్గమే మాకు దారి" అని భావోద్వేగంతో తెలిపారు. బహుజన ఉద్యమానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివని, ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. శాంతకుమార్ ఇకలేరన్న నిజం బహుజన వాదులకు భారంగా మారింది. కానీ ఆయన ఆలోచనలు, ఆయన పోరాటం, ఆయన స్ఫూర్తి మాత్రం ఎప్పటికీ నిలిచేలా ఆయన జీవితమే ఒక ప్రేరణగా మిగిలింది. ఈ కార్యక్రమం క్రిస్టియన్ సంప్రదాయ పద్ధతులతో అంత్యక్రియలు నిర్వహించారు. కళాకారుకు పాటలు పాడుతూ ఆయనకు నివాళులు అర్పించారు. ఈ మెదక్ , సంగారెడ్డి జిల్లాల నుండి భాహుజ నాయకులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హత్నూర మండలానికి చెందిన దళిత, బహుజన వాదులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని శాంత కుమార్ తొ ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.



## అత్తాపూర్ వార్డ్ కార్యాలయంలో ఘనంగా సీనియర్ సిటిజన్స్ కార్డుల పంపిణీ

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం అత్తాపూర్ వార్డ్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వృద్ధుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, వారి సామాజిక భద్రతను నిర్ధారించే దిశగా ఈ కార్యక్రమం కొనసాగింది. అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య ఆదేశాల మేరకు, అధికారులు వార్డ్ పరిధిలోని అర్హులైన 20 మంది వృద్ధులకు ఆసరా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారునికి చేరాలనే లక్ష్యంతో ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్ కార్డుల ద్వారా వృద్ధులకు వివిధ ప్రభుత్వ సేవల్లో ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డీపీవో , సీవో, అండ్ వి ఆర్ పి, ఆర్ పిలు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు రిసోర్స్ పర్సన్లు మరియు ఇతర వార్డ్ సిబ్బంది పాల్గొన్నారు. తమకు కార్డులు అందజేసినందుకు సీనియర్ సిటిజన్లు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మందమర్రి రైల్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**ఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతి పత్రం**



**మంచిర్యాల ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి రైల్వే స్టేషన్‌లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి, జాతీయ నాయకులు,బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ కు వినతి పత్రం సమర్పించారు. మంగళవారం మంచిర్యాలలోని ఎంపీ నివాసంలో ఆయనను కలిసి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ... మందమర్రి రైల్వే గేట్ సమీపంలో నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జి పనులు గత ఐదేళు ్లగా కొనసాగుతున్నప్పటికీ పూర్తి కాలేదని తెలిపారు. మూడవ రైల్వే లైన్ ఏర్పాటు అనంతరం గేటు మూసివేయడంతో నార్లాపూర్, రామకృష్ణాపూర్, మందమర్రి ప్రాంత ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అండర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఎంపీని కోరారు.అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం రామగిరి ప్యాసింజర్, కాగజ్‌నగర్ (తెలంగాణ) ఎక్స్‌ప్రెస్, సింగరేణి ప్యాసింజర్ రైళ్లను మందమర్రి స్టేషన్‌లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని మూడో లైన్ వరకే పరిమితం చేయకుండా నాలుగో లైన్ దాటి పూర్తిస్థాయిలో నిర్మించాలని సూచించారు. నూతనంగా అభివృద్ధి చేస్తున్న స్టేషన్‌లో వికలాంగులు, వృద్ధుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, టికెట్ బుకింగ్ కౌంటర్లను ఇరువైపులా ఏర్పాటు చేయాలని కోరారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్యలను రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పర్యావరణ సంరక్షణే లక్ష్యం -- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే సందర్భంగా గోడ పత్రిక ఆవిష్కరణ




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 21:** అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే సందర్భంగా జిల్లాలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. "99 రోజుల ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా, నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ పాండుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. "భూమిని కాపాడుకుందాం", "ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం", "పచ్చదనం పెంచుదాం" వంటి నినాదాలు కేవలం మాటల్లో కాకుండా ఆచరణలోకి రావాలని పేర్కొన్నారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆమె తెలిపారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, విస్తృతంగా చెట్లను నాటడం, నీటి వనరులను సంరక్షించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ముఖ్యంగా యువత పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని ఆకాంక్షించారు. అందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే భూమిని కాపాడగలమని, పర్యావరణ హిత కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, ఎన్ జి సి జిల్లా సమన్వయ కర్త మాధవ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చందిప్ప మరకత శివలింగం ఆలయ కమిటీకి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నోటీసు జారి...

**ఈ నెల 15ను తో ముగిసిన గడువు... ఐదేండ్ల ఆలయ ఖాతాలు, రాకార్డులన్నింటిని ఇవ్వాలని ఆదేశం...**

**లేనిచో చట్ట ప్రకారం ఎండోన్మెంట్ అధికారుల చర్యలు...**





**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండలం, చందిప్ప గ్రామంలోని మరకత శివలింగ ఆలయ కమిటి సభ్యులకు మార్చి 30న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, సంబంధిత అధికారులు నోటీసు జారిచేయడం జరిగినది. మరకత శివలింగ నామ కరణ భక్తుడు, ఆలయ పునః నిర్మాణ శ్రీకారకుడు, కోటి దీపోత్సవం భక్తి టీవీ ధర్మకర్త అవార్డు గ్రహీత ఆర్.నరేష్ కుమార్ 10-6-2005 తేదీన ఇచ్చిన పిర్యాదు మేరకు ఎండోన్మెంట్ అధికారులు శాఖా పరంగా నోటీసులు జారీ చేయడం జరిగింది. గత ఐదు సంవత్సరాల ఆలయ ఖాతాలు, రికార్డులన్నింటిని 15రోజుల్లోపు కార్యాలయానికి అందించవలసిందిగా కోరడం జరిగింది. అలా చేయడంలో విఫలమైతే నిబంధనల ప్రాకారం తదుపరి అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేరక్కొన్నారు. మరియు చట్టం 30/1987లోని సెక్షన్ 29 ప్రకారం సదరు ఆలయానికి శాఖా పరమైన వ్యక్తిని నిమించడం కోసం అవసరమైన నివేదికను కమిషనర్ దేవాదాయ శాఖ, తెలంగాణ హైదరాబాద్ కార్యాలయానికి ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## రావిర్యాల ఔటర్ సర్వీస్ రోడ్‌పై ఘోర ప్రమాదం

**బైక్‌ను ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం... తండ్రి-కొడుకు మృతి**

**తల్లి, కూతురికి తీవ్ర గాయాలు -- ఆస్పత్రిలో చికిత్స**



క్రైమ్ మిర్రర్, మహేశ్వరం, ప్రతినిధి: ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రావిర్యాల సమీప ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై మంగళవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కుమారుడు ప్రాణాలు కోల్పోగా, తల్లి మరియు కూతురు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసుల వివరాల ప్రకారం, సాహెబ్‌నగర్, వనస్థలిపురం ప్రాంతానికి చెందిన ప్రశాంత్ గౌడ్ తన భార్య వాణి, పిల్లలు శ్రీతన్, శశికలతో కలిసి ద్విచక్ర వాహనంపై సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయానికి వెళు ్తన్నారు. ఈ క్రమంలో రావిర్యాల వద్ద వండర్లా సమీపంలోకి చేరుకున్న సమయంలో గుర్తు తెలియని వాహనం వారి బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ప్రశాంత్ గౌడ్ అక్కడికక్కడే మృతిచెందగా, అతని కుమారుడు శ్రీతన్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. భార్య వాణి, కూతురు శశికలకు తీవ్ర గాయాలు కావడంతో వారిని తుక్కుగూడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ప్రమాదానికి కారణమైన వాహనం ఘటనాస్థలం నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆదిబట్ల పోలీసులు వెల్లడించారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు చట్టాలపై అవగాహన అవసరం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య పిలుపు





**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 21:** సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహాల నిరోధక చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ, పిల్లల హక్కులు మరియు భద్రత కోసం ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆమె పిలుపునిచ్చారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాలకు సంబంధించిన పాక్సో చట్టం కింద కఠిన శిక్షలు అమలులో ఉన్నాయని వివరించారు. అలాగే డొమెస్టిక్ వైలెన్స్ చట్టం ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ కల్పించబడుతోందని తెలిపారు.సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ మోసాల పట్ల మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అన్యాయం జరిగినా భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. వృద్ధుల సంరక్షణ బాధ్యత కుటుంబ సభ్యులదేనని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఆమె పేర్కొన్నారు. గ్రామస్థులందరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హత్నూర పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం మధ్యలోనే ప్రభుత్వ శాఖ భవనాలు ఉండేలా చూసుకోవాలి

### ఎక్కడో ఊరికి దూరంగా ఊరి బయట కడితే ప్రజలకు ఉపయోగకరం కాదు...

### నూతనంగా మంజూరైన రోడ్ల పనుల్లో.... ప్రమాదపు మూలమలుపు లేకుండా నిర్మించాలి...

### పంచాయతీరాజ్ రోడ్లు భవనాల అభివృద్ధి పై సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 21, క్రైమ్ మిర్రర్:** గ్రామం మధ్యలోనే ప్రభుత్వ శాఖల భవనాలు ఉండేలా అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 161 గ్రామపంచాయతీలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు,ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల స్థితి ఎలా ఉంది.. ఎక్కడెక్కడ నూతన భవనాలు నిర్మించాలి, నిర్మాణంలో ఉన్న భవనాల ప్రగతి, ఇటీవల నూతనంగా మంజూరైన పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం ఎలా ఉండాలనే దానిపై మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామపంచాయతీల భవనాలను ఆయా జనాభాలను బట్టి గ్రేడ్లుగా విభజించి అంచనాలు రూపొందించాలన్నారు.. ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న గ్రామపంచాయతీ భవనాలను మునుగోడు క్యాంపు కార్యాలయం మాదిరిగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు.రాబోయే కాలంలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఈ గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు ఉండాలని సూచించారు.గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాలు గ్రామ మధ్యలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రదేశాలను ఎంపిక చేసి ఆ తర్వాతే నిర్మాణాలు చేపట్టాలన్నారు.ఒకవేళ గ్రామం మధ్యలో స్థలం దొరకని సందర్భంలో అవసరమైతే అందుబాటులో ఉన్న స్థలాన్ని కొనుగోలు చేసైన భవనాలను నిర్మించాలన్నారు.మునుగోడు నియోజకవర్గంలో మంజూరైన 58 పంచాయతీరాజ్ శాఖ రోడ్ల పనుల్లో స్థానికులను భాగస్వామ్యం చేస్తూ ప్రమాదపు మూలమలుపులు లేకుండా నేరుగా నాణ్యతగా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చే బాధ్యత తనదని, నిర్మాణాలు నాణ్యతగా ప్రజలకు అవసరం వచ్చే విధంగా చూసే బాధ్యత మీదని వీలైనంత తొందరగా అన్ని పనులకు అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు..ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ పంచాయతీ రాజ్ శాఖ ఈఈ గిరిధర్, డిఇ భాలుచందర్, డి ఈ నాగేశ్వరరావు, ఏఈలు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల ఆందోళన బకాయిలు చెల్లించాలని డిమాండ్

అనంతపురం: రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నేతలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల జీతాల కోసం స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఒక్కరోజు మెరుపు సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ కార్మికులకు. బకాయి ఉన్న రెండు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర కార్యదర్శి ముర్తుజా మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏటీఎం నాగరాజు నాగభూషణం, నగర అధ్యక్ష కార్యదర్శులు. గోపాల్ సాకే తిరుమలేశు. ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు, ఓబుళపతి, మల్లికార్జునలు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులకు గురవుతుంటే రెండు నెలలు గడుస్తున్న. జీతాలు రాని పరిస్థితి నెలకొందన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి కార్మికులు బలవుతున్నారని ధ్వజమెత్తారు. సకాలంలో కార్మికుల వేతనాల బిల్లు తయారుచేసిన వాటి ఆమోదము అప÷-లోడింగ్ లో అధికారుల నిర్లక్ష్య వైఖరి దారుణమన్నారు. ఇప్పటికే చదువుతున్న పిల్లలకు. పరీక్షలు పూర్తయ్యాయి. స్కూళ్లు, కాలేజీలు తొందరలోనే ఓపెన్ అయ్యే పరిస్థితి. ఇప్పటికే ఇంటి అ÷-దదెలు కట్టలేక. నిత్యవసర సరుకులు లేక. అధిక వడ్డీలకు డబ్బు తీసుకొని. వడ్డీలు చెల్లించలేని దుర్భర పరిస్థితుల్లో. కార్మికులు బతికిడుస్తున్నారు. అలాగే. మున్సిపల్ కార్మికుల సమస్యలు. చనిపోయిన వారి కుటుంబంలో వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని. రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచి. వారి బిడ్డలకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు కమిషనర్. జస్వంత్ రావు కు వినతి పత్రం చల ఇచ్చారు మంగళవారం సాయంకాలం లోగ జీతాలు కార్మికుల ఖాతాలో జమ కాకపోతే. ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి. ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ. కోశాధికారి. లక్ష్మి నరసమ్మ.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

### ఉపాధి హామీని మరింతగా విస్తరించాలి

### ఎక్స్ వేదికగా జగన్ పోస్ట్

అమరావతి: గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ మద్దతు క్రమంగా తగ్గిపోతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామీణ ప్రజలకు కీలకంగా ఉపయోగపడేజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం సమర్థవంతంగా అమలు కావడం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల చేతిలో ఖర్చు చేయగలిగే ఆదాయం పెరుగుతుందని, దాంతో గ్రామీణ మార్కెట్లలో వినియోగం పెరిగి ఆర్థిక చలనం వస్తుందని వివరించారు. ఎక్కువగా ఖర్చు చేసే వర్గాల చేతిలో డబ్బు ఉంటే గ్రామీణ ఆదాయ వినియోగం పెరుగుతుందని, అది మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని అన్నారు వైఎస్ జగన్. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంజీఎన్ఆర్ఈజీఏ అమలులో దేశవ్యాప్తంగా అగ్రగామి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. అయితే, గత రెండేళ్లుగా టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో ఈ పథకం పనితీరు తీవ్రంగా పడిపోయిందని జగన్ విమర్శించారు. లేబర్ బ్జడెట్, పని చేసిన కుటుంబాల సంఖ్య, ఖర్చు చేసిన నిధులు వంటి అన్ని అంశాల్లో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోందని ఆరోపించారు. గత రెండేళ్లలో జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్ వృద్ధి రేట్లు కూడా తగ్గాయని జగన్ తెలిపారు. ఇది ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందనే సంకేతమని అన్నారు. ప్రజల చేతిలో డబ్బు లేకపోవడంతో డిమాండ్ పడిపోతుందని, దాని ప్రభావం వ్యాపార రంగంపై కూడా పడుతోందని చెప్పారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం విఫలమవుతోందని దుయ్యబట్టారు.. అవినీతి ఆరోపణలు, సంపద కూడబెట్టాలనే అధిక ఆశలతో ప్రభుత్వం దారి తప్పుతోందని విమర్శించారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా సమన్వయ అధికారి సంగారెడ్డి జిల్లా




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 21:** తెలంగాణ సామాజిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల (ుౌుాఔ=-=జీజజజు-2026) ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా సమన్వయ అధికారి జి. కల్పన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజీలలో బి.పి.సి (దీఉూజ), ఎం.పి.సి (వీూజ), సి.ఇ.సి / ఎం.ఇ.సి (జజుజ/వీజుజ) గ్రూపులతో పాటు వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశం పొందదలచిన అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

**ముఖ్యమైన తేదీలు**

దరఖాస్తుల ప్రారంభం: 06-04-2026
చివరి తేదీ: 25-04-2026
ప్రవేశ పరీక్ష తేదీ: 15-05-2026
పరీక్ష సమయం: ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు

అర్హత

2025--26 విద్యా సంవత్సరంలో SSC / ICSE / CBSE 10వ తరగతి చదువుతున్న లేదా ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు వెబ్‌సైట్లు

http://rjcet.telangana.gov.in?
http://tgswreis.telangana.gov.in?

ప్రవేశాలు తెలంగాణ సామాజిక సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీలలో నిర్వహించబడతాయి. ఎంపిక RJCCET-2026 ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా జరుగుతుంది.అర్హులైన విద్యార్థులు నిర్దేశిత తేదీలలోపు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమన్వయ అధికారి కోరారు.

## ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

### బాధ్యతాయుతమైన వ్యక్తి ఇలాంటి మాటలా

### మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఉగ్రవాది అని సంబోధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. ఓ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నాయకుడిగా ఖర్గేకు పేరు ఉందని ప్రస్తావించారు. బాధ్యాతాయుతమైన ప్రధానమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై.. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని తెలిపారు. ఖర్గే.. మోదీపై పదే పదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండటం.. ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని బట్టబయలు చేస్తోందని విమర్శించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడంలో అహోరాత్రులు శ్రమిస్తున్న మోదీని ఉగ్రవాదిగా సంబోధించే ముందు.. ఉగ్రవాదులతో కాంగ్రెస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన విషయాన్ని మల్లికార్జున్ ఖర్గే గుర్తుపెట్టుకుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో.. కశ్మీర్ వేర్పాటువాద ఉగ్రవాది యాసిన్ మాలిక్‌తో చర్చలు జరిపిన విషయం ఖర్గేకు గుర్తులేదా..? అని ప్రశ్నించారు. ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. రాజకీయాల్లో మరీముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమని.. కానీ ఈ ప్రయత్నంలో వ్యక్తిగత దూషణలకు చోటులేదని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలోనూ కావాల్సినంత విషం కక్కారని ఆగ్రహించారు. ఎన్నికల ప్రచారంలో మహిళలు తమను ద్వేషిస్తున్నారని తెలిసి ఆవేదనతో, ఆక్రోషంతో ప్రధానమంత్రి మీద ఇలాంటి విమర్శలు చేయడం సరికాదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## విజయవాడలో మున్సిపల్ వర్కర్స్ ధర్నా

విజయవాడ,ఏప్రిల్: మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం పని బంద్ చేసి మున్సిపల్ కార్మికులందరూ విజయవాడ అలంకారీ సెంటర్ దగ్గర ఉన్న ధర్నా చౌక్ లో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు టి.ప్రవీణ్ అధ్యక్షత వహించారు. సి.పి.ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ కార్మికులకు మార్చి నెల జీతం ఇవ్వకపోగా చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్ కు రూ. 76 లక్షలు ఇచ్చారని అన్నారు. రోడ్డు ఊడ్చే మున్సిపల్ కార్మికులకు జీతాలు వేయడానికి చేతులు రాలేదని మండిపడ్డారు. కార్మికులు పస్తులు పడుకుంటే ప్రభుత్వం పండగ చేసుకుంటుందని, అందుకనే రాబోయే కాలంలో కార్మికులకు జీతాలు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

క్రైమ్ మిర్రర్

సినిమా

10

బుధవారం

22-4-2026

# కుష్బూ వారసురాలిద్దరూ రెడీ..



ఉత్తరాది నుంచి దక్షిణాదికి దిగుమతి అయిన నటి కుష్బూ హిందీలో బాల నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ సంచలన నటి ఆ తరువాత తెలుగులో వెంకటేష్‌కు జంటగా కలియుగ పాండవులు చిత్రంలో కథానాయికిగా పరిచయమయ్యారు. ఆ తరువాత వరుషం-- 16 చిత్రంతో కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు. విశేషం ఏమిటంటే ఈమె తెలుగు, తమిళం భాషల్లో నటించిన రెండు చిత్రాలు విజయం సాధించాయి. ఆ తరువాత ఈ రెండు భాషల్లోనూ పలు చిత్రాల్లో నటించారు. తమిళంలో రజనీకాంత్, కమలహాసన్, విజయకాంత్, ప్రభు, కార్తీక్ వంటి నటులతో జంటగా నటించారు. కథానాయకిగా బిజీగా ఉండగానే దర్శకుడు సుందర్.సి ని ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆ తరువాత రాజకీయ రంగప్రవేశం చేసి ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ప్రచార కర్తగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. మరో పక్క నిర్మాతగా చిత్రాలు నిర్మిస్తున్నారు. సుందర్.సి, కుష్బూ దంపతులకు అవంతిక, ఆనందిత అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఇప్పుడు వారు కూడా సినీ రంగప్రవేశం చేయడం విశేషమేమీ కాదు. చిన్న కూతురు ఆనందిత దర్శకుడు మణిరత్నం వద్ద సహాయ దర్శకురాలిగా చేరారు. పొన్నియిన్ సెల్వన్ 1, 2, థగ్‌లైఫ్ చిత్రాలకు పని చేశారు. పెద్ద కూతురు అవంతిక హీరోయిన్‌గా రంగప్రవేశం చేశారు. ఈమె లండన్‌లో నటనలో శిక్షణ పొందారన్నది గమనార్హం. ఇటీవల ఒక వాణిజ్య ప్రకటనలో నటించి తల్లి కుష్బూ ప్రశంసలు అందుకున్నారు. తాజాగా ఆరంభం అనే మలయాళ చిత్రంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో సరిత మరో ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. సురేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ తాజాగా ప్రారంభమైంది. అవంతిక త్వరలో తమిళ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ అవుతారని ఆశించవచ్చు.

## కాన్సెప్ట్ బాగుంది కానీ... అందులో వాస్తవం లేదు: దర్శకుడు క్రిష్



దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తదుపరి మూవీ అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కనుందని, అందులో ఏడుగురు హీరోయిన్లు నటించనున్నారనే వార్తలు ఇటీవల సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ ప్రచారంపై స్పందించిన క్రిష్.. ఏడుగురు హీరోయిన్లు, ట్రెక్కింగ్ అడ్వెంచర్.. ఐడియా బాగుంది, కానీ ఇది నిజం కాదని అన్నారు. సోషల్ మీడియాలో పుట్టిన మరో స్క్రిప్ట్ మాత్రమేనంటూ వదంతులకు తనదైన శైలిలో ఫుల్‌స్టాప్ పెట్టారు. తన కొత్త సినిమా వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తానని చెప్పారు. గమ్యం మూవీతో దర్శకుడిగా పరిచయమైన క్రిష్, ఆ మూవీతో తెలుగు ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని అందించిన సంగతి తెలిసిందే. తరువాత వేదం, కృష్ణం వందే జగద్గురుమ్ వంటి ఆలోచనాత్మక చిత్రాలు, అలాగే కథానాయకుడు (ఎన్టీఆర్) వంటి బయోపిక్‌ను తెరకెక్కించారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన హరి హర వీరమల్లు, ఘాటి మూవీలు గత ఏడాది విడుదలయ్యాయి.



## లొకేషన్‌లో వాగ్వివాదం

షూటింగ్ టైమ్‌లో క్రియేటివ్ డిఫరెన్స్ కామన్. డైరెక్టర్‌కీ డీవోపీకీ మధ్య ఈ విషయంలో గొడవలెక్కువగా వస్తుంటాయి. మూవీ మేకింగ్‌పై నిర్మాతకు అవగాహన ఉంటే కూడా సెట్‌లో వాదనలకు ఆస్కారం ఉంటుంది. ఈ మధ్య సెట్స్‌లో హీరోల జోక్యం కూడా ఎక్కువైందని, కొందరు హీరోలైతే డైరెక్టర్లకీ, డీవోపీలకూ షాట్ ఎలా పెట్టాలో కూడా చెబుతున్నారనీ ఇన్‌సైడ్ టాక్.. ఈ విషయంలో బాలీవుడ్ రెండాకులు ఎక్కువే చదివింది. అక్కడ హీరోయిన్లు కూడా జోక్యం చేసేసుకుంటున్నారట. వివరాల్లోకెళ్తే. యష్‌రాజ్ ఫిల్మ్స్ పతాకంపై లేడీ స్పై థ్రిల్లర్‌గా 'ఆల్ఫా' సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అలియాభట్ లీడ్‌రోల్ చేస్తున్నది. శివ్‌రావెల్ దర్శకుడు. ఈ సినిమా షూటింగ్‌లో అలియాభట్ జోక్యం అధికమవ్వడంతో లొకేషన్‌లో పెద్ద గొడవే జరిగిందట. లొకేషన్‌లో దర్శకుడు శివ్‌రావెల్‌కు క్రియేటివ్ అవుట్‌పుట్స్‌ని అలియా ఎక్కువగా ఇస్తుండటం అసలు గొడవకు కారణమైందని వినికిడి. యాదృశ్చికంగా బాబీడియోల్ కాంబినేషన్ సీన్స్ తీస్తున్నప్పుడు కూడా ఇది జరిగిందట. ఈ విషయంలో కొంతవరకూ బాబీడియోల్ సర్దుకుపోయినా.. వ్యవహారం శృతి మించడంతో అభ్యంతరం తెలియజేయక బాబీడియోల్‌కి తప్పిందికాదు. దాంతో ఇద్దరి మధ్య ఓ స్థాయిలో వాగ్వివాదం జరిగిందట. ఈ గొడవను చల్లార్చి, షూటింగ్‌ను సజావుగా నడిపించేందుకు దర్శక,నిర్మాతలు చాలా కష్టపడాల్సివచ్చిందట. ప్రస్తుతం బాలీవుడ్ మీడియాలో ఈ విషయంపై కథనాలు వెలువడుతున్నాయి. 'అల్ఫా' సినిమా విషయంలో అలియా అధికంగా జోక్యం చేసుకోవడానికి కారణం యష్‌రాజ్ ఫిల్మ్స్ గత చిత్రాలైన వార్ 2, మర్దానీ 3 చిత్రాల ఫలితాలేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.






## సీతతో విడిపోయిన తర్వాత చాలా సంతోషంగా ఉన్నా: పార్తీబన్

సినీ నటి సీత, దర్శకుడు, నటుడు పార్తీబన్ 1990లో ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. దాదాపు 12 ఏళ్ల వైవాహిక జీవితం తర్వాత ఇద్దరూ విడిపోయారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు ఒక కుమారుడిని దత్తత తీసుకున్నారు. విడిపోయినప్పటి నుంచి పార్తీబన్ ఒంటరిగానే ఉంటున్నారు. సీత మాత్రం మరొక వ్యక్తిని పెళ్లాడి, ఆ తర్వాత ఆయనతో కూడా విడిపోయారు. సీతతో తన వివాహం, విడిపోవడంపై పార్తీబన్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... సీతతో విడిపోయినందుకు తాను ఎప్పుడూ బాధపడలేదని చెప్పారు. నిజం చెప్పాలంటే ఆమెతో విడాకులు తీసుకున్న తర్వాత చాలా సంతోషంగా ఉన్నానని తెలిపారు. అయితే, ఆమెతో ఉన్న 12 సంవత్సరాలు తన జీవితంలో మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయిందని చెప్పారు. ఈ రోజుల్లో పురుషులు కానీ, మహిళలు కానీ వివాహం చేసుకోవడం కంటే స్వతంత్రంగా ఉండానికే ఇష్టపడతారని... ఏ మహిళ కూడా వివాహం పేరుతో పరిమితులు ఉండే జీవితాన్ని కోరుకోదని తెలిపారు. పార్తీబన్ చేసిన ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.



## వారణాసి ఏ జానర్ మూవీ?... రాజమౌళి సమాధానం ఇదే!

దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'వారణాసి'పై ఆసక్తి రోజు రోజుకీ పెరుగుతోంది. హీరోగా మహేశ్ బాబు నటిస్తుండగా, ఈ చిత్రం ఏ జానర్‌కు చెందిందన్న దానిపై వివిధ ఊహాగానాలు వినిపించాయి. టైటిల్ గ్లింప్స్ విడుదలైన తర్వాత కథపై మరింత ఆసక్తి పెరిగింది. ఇక ఆటోమేటిక్ వీల్‌చైర్‌లో విలన్ పాత్రలో కనిపించిన పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్ ఆధారంగా ఇది సైన్స్ ఫిక్షన్ సినిమా అంటూ ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారానికి స్వయంగా రాజమౌళి క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. 'వారణాసి'కి సైన్స్ ఫిక్షన్ ఫీల్ ఉన్నా, ఇది ఆ జానర్ సినిమా కాదని స్పష్టం చేశారు. ఇది ఫాంటసీ --మైథలాజికల్ మూవీ అని వెల్లడించారు. ఆర్ఆర్ఆర్ విజయంతో ఎలాంటి ఒత్తిడి లేదని రాజమౌళి తెలిపారు. కొత్త సినిమా ప్రారంభించినప్పుడు గత చిత్రాల ఫలితాలను దృష్టిలో పెట్టుకోనన్నారు. రుద్ర పాత్రలో వృషభంపై మహేశ్ ఎంట్రీ 'వారణాసి'లో గ్రేటెస్ట్ సినిమాటిక్ మూమెంట్ అవుతుందన్నారు. దర్శకుడిగా ప్రేక్షకులకు ఎప్పుడూ కొత్త అనుభూతి ఇవ్వాలనుకుంటానని తెలిపారు. అది కేవలం విజువల్స్ పరంగానే కాదు, భావోద్వేగాల పరంగానూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ మూవీ రన్‌టైమ్ మూడు గంటల కంటే తక్కువగానే ఉండొచ్చని భావిస్తున్నానన్నారు. పూర్తి సినిమాను ఐమ్యాక్స్ వెర్షన్‌లో తెరకెక్కించాలని భావించినప్పటికీ, కొన్ని పరిమితుల కారణంగా కొన్ని సన్నివేశాలనే ఆ ఫార్మాట్‌లో రూపొందిస్తున్నామని తెలిపారు. రామాయణం ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, దానికి సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులు సవాలుగా ఉన్నాయని చెప్పారు. ఈ భారీ ప్రాజెక్ట్ 'వారణాసి' 2027 ఏప్రిల్ 7 న ప్రేక్షకుల ముందుకు రానుంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.